

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





మంగళవారం 18 ఫిబ్రవరి 2025 పేజీలు 12


## దేశానికే దిక్సూచి

# తెలంగాణ తొలి సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- తెలంగాణ అంటే కెసిఆర్... కేసీఆర్ అంటే తెలంగాణ ఎమ్మెల్సీ నవీన్ కుమార్
- కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



కూకట్‌పలి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపడంతో పాటు దేశానికే కేసీఆర్ దిక్సూచిగా నిలిచారని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ తెచ్చిన ఉద్యమ నాయకుడు తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం శుభ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కూకట్ పల్లి చిత్తారమ్మ దేవాలయములో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటారు. రిక్షా పుల్లర్ కాలనీ ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమము లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి ,

# కేసీఆర్ జన్మదిన వేడుకలు

## తెలంగాణ అపర భగీరధుడు కేసీఆర్ : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ డబుల్ బెడ్ రూం సముదాయాల వద్ద తెలంగాణ అపర భగీరథుడు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టి లాంగ్ లివ్ కేసీఆర్ అనే నినాదాల మధ్య కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో ఎంపీ జోగినిపల్లి సంతోష్ పిలుపు మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం వద్ద కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా చెట్టును నాటారు. మా సొంతింటి కలను నెరవేర్చిన మహా నేత కేసీఆర్ పుట్టిన రోజే మా గృహప్రవేశానికి అత్యంత శుభసమయమని భావించి గృహ ప్రవేశం చేస్తున్న లబ్ధిదారులకు వివేకానంద శుభాకాంక్షలు తెలియజేస్తూ రిబ్బన్ కట్ చేశారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గత పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పరిచి అభివృద్ధిలో నా భూతో, నా భవిష్యత్ అనే విధంగా పాలన చేసిన మహానేత కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్, మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు

- జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి వెల్లడి
- ఎవరి పనులు వారు బాధ్యతగా చేయాలి
- జీహెచ్ఎంసి వ్యాప్తంగా ప్రజావాణికి 139 అర్జీలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించరాదని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... టౌన్ ప్లానింగ్ నకు సంబంధించి అక్రమ నిర్మాణాలపై సర్కిళ్లలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరగడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారహితంగా ప్రవర్తించడం సరికాదని, ఎవరి పనులు వారు బాధ్యత గా చేయాలన్నారు. నిబంధనల మేరకు అధికారులు పనిచేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు స్పీకింగ్ ఆర్డర్స్ జారీ అయిన తర్వాత వెంటనే అనుసరించాల్సిన తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నిబంధనల మేరకు అక్రమ నిర్మాణాలు తొలగించడంలో వెనకడుగు వేయరాదని ఆయన స్పష్టం చేసారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 57 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 25, ట్యాక్స్ సెక్షన్ 12, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్, ఫైనాన్స్ విభాగాలకు 3 చొప్పున, యు.బి.డి. ల్యాండ్ అక్విజేషన్ విభాగాలకు 2 చొప్పున, శానిటేషన్, యు.సి.డి, ఎలక్ట్రికల్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 6 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 82 అర్జీలు అందాయని, అందులో కూకట్ పల్లి జోన్ లో 29, ఎల్బీనగర్, సికింద్రాబాద్ జోన్ లలో19 చొప్పున, శేరిలింగంపల్లి జోన్ లో 10, చార్మినార్ జోన్ లో 4, ఖైరతాబాద్ జోన్ లో ఒక్క ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు,సీపీ పి శ్రీనివాస్ గీతా రాధిక, పంకజ, సుభద్ర దేవి, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ , యు.బి.డి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, అడిషనల్ సి.సి.పి గంగాధర్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, డిప్యూటీ సీఈ పనసారెడ్డి,హౌసింగ్ ఈ ఈ లు పీవీ రమణ, రాజేశ్వర్ రావు.వాటర్ వర్క్స సాయి రమణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కింది : శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందని శంభీపూర్ క్రిష్ణ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ రాజ్యసభ సభ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రదాత జోగినపల్లి సంతోష్ సూచన మేరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదినత్సవం సందర్భంగా 71 మొక్కలను నాటారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరికి చెరువు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌కి వినతి

కొంపల్లి మేజర్ న్యూస్ : జగదిరిగుట్ట, గాజులరామారం పరిధిలో విస్తరించి ఉన్నటువంటి పరికి చెరువు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని చెరువు పరిరక్షణ సమితి నాయకులు హైడ్రా కమిషనర్ ను కోరారు. సోమవారం హైడ్రా ప్రజావాణిలో మరోసారి చెరువు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పరికి చెరువును కాపాడటానికి వెంటనే చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చెరువు పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ హైడ్రా కమిషనర్ గా మీరు వచ్చి, చెరువులో కబ్జాలు చేయొద్దని సూచించినప్పటికీ తిరిగి యధావిధిగా చెరువులో మట్టిపోస్తూ కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఇలానే ఇంకో నెల రోజులు సాగితే ఉన్న చెరువు మొత్తం అన్యాక్రాంతం అవుతుందని, వెంటనే ముందుగా చెరువు స్థలంలో ఇల్లు కట్టకుండా, మట్టి పోయకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ మాట్లాడుతూ అధికారులను కచ్చితంగా అక్కడ నిర్మిస్తున్నటువంటి అక్రమ నిర్మాణాలను వెంటనే నోటీసులు పంపించి తొలగించాలని, అదేవిధంగా చెరువు



పరిరక్షణ కొరకు చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. రెండు వారాల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరువు పరిరక్షణ సమితి నాయకులు ఉమా మహేష్, సాయికుమార్ పంతుల, పవన్ రెడ్డి, జంబు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే దిక్సూచి తెలంగాణ తొలి సీఎం కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి** :మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పెద్ద భాస్కర్, భద్రయ్య, ఆంజినేయులు, విజయ లక్ష్మి అనిత, రాధికా తదితరులు పాల్గొన్నారు. **★బాలాజీ నగర్ డివిజన్లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...** భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బాలాజీనగర్ డివిజన్ కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లో గల శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి.. కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఉద్యమ కాలమైనా, పరిపాలనా ప్రస్థానమైనా నిత్యం తెలంగాణనే శ్వాసించిన నేత అని కొనియాడారు.. రాష్ట్రం కోసం ఢిల్లీ గద్దెనే ఎదిరించి, ఆత్మగౌరవ పతాకాన్ని ఎగరేసిన ధీశాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, అధ్యక్షురాలు అనితా శ్రీపాద, అశోక్ భూమండ్ల, సప్పిడి శ్రీనివాస్ రావు, అంజి గౌడ్, యాదుల్, దుగూరి ప్రకాష్, భాస్కర్ రావు, బందెప్ప, జిమ్ గోపాల్, మోహన్ రావు, ఏజాజ్, శ్రీనివాస్, అనితా, జ్యోతి, సావిత్రి, భవాని, ముత్యాపాగ శ్రీనివాస్ శివాజీ యువక మండలి తదితరులు పాల్గొన్నారు.బోయిన్పల్లి లో కేసీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ తెచ్చిన ఉద్యమ నాయకుడు తెలంగాణ జాతిపిత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం శుభ సందర్భంగా ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుమారు 2000 మంది మహిళలకు ఉచిత చీరల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, డివిజన్ జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్ సీనియర్ నాయకులు నరేంద్ర గౌడ్ , సయ్యద్ ఇజాజ్ భాయ్ జంగయ్య మక్కల నర్సింగ్ రావు, కర్రె లావణ్య మరియు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రజావాణి కార్యక్రమం-జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ డా. జి. ముకుందరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో ప్రజలనుంచి 546 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని ఆయన చెప్పారు. అట్టి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ.ఈ. వెంకటచారి,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,జిల్లా అధికారులు ఆర్. రోహిణి,, పవన్‌కుమార్,కోటాజీ,డి .ఎం.హెచ్.ఓ. డా. జె. వెంకటి, సుబ్రమణ్యం, రాజేందర్,శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి కళ్యాణం

దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలో సో విమవారం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల జాతర, కళ్యాణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి కృపప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పిఏసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, శంకర్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ జీతయ్య, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి, నాయకులు అనిల్, యువ నాయకులు సాయి ముదిరాజ్, శివ గుప్త, శ్రీకాంత్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కీర్తన గోల్డ్ లోన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ భాగ్ హయత్నగర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ లో ఏర్పాటు చేసిన కీర్తన గోల్డ్ లోన్స్ ప్రైవేట్ బ్రాంచ్ ను సోమవారం స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీలం శివ ,క్లస్టర్ మేనేజర్ రాజేష్ కుమార్, సేల్స్ మేనేజర్ బాలకుమార్, ఎర్ర శ్రీనివాస్, శ్రీను, స్రూఎజిత్, జ్యోతి,రేవంత్, నాయకులు హయత్నగర్ డివిజన్ అధ్యక్షులు గంగని శ్రీనివాస్, పాతూరి శ్రీధర్ గౌడ్, సాయిరాం గౌడ్, ఎల్లారెడ్డి, కడారి యాదగిరి యాదవ్, ప్రేమ్, తోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సూసైడ్



హయత్ నగర్, మేజర్ న్యూస్: నిర్మాణష్య ప్రదేశంలో వచ్చి ఓ మహిళ సూసైడ్ చేసుకున్న ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బి.యన్ రెడ్డి నగర్ లోని వినాయక హిల్స్ కి చెందిన చెత్రం శ్వేత మహేష్ దంపతులు. వారికి 11 నెలల కొడుకు ఉన్నాడు. తన భర్తకు అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో మానసిక క్షోభకు గురైన శ్వేత ఆటో బుక్ చేసుకుని, హయత్ నగర్ కుంట్లూరు లోని నిర్మాణస్య ప్రదేశంలోకి వచ్చింది. అక్కడ తంసప్ లో లైజాల్, డొమెక్స్, ఎలుకల మందు కలుపుకొని తాగింది. గమనించిన స్థానికులు 100కు చేసి సమాచారం ఇచ్చారు. అక్కడకు వెళ్లి నాకు కానిస్టేబుల్ లో చేతను స్థానికంగా ఉన్న ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చేర్చారు. ఇప్పుడు ఆమె పరిస్థితి నిలకడగా ఉందనీ పోలీసులు తెలిపారు

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు




కాప్రా,మేజర్ న్యూస్..తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు సోమవారం సీనియర్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ అధ్వర్యంలో చక్రిపురం చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కనకరాజు గౌడ్,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,పండాల శివకుమార్ గౌడ్,నాయకులు చల్లా వెంకటేష్,బాలనర్సింహా, అశోక్,ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మనసురాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్న గుట్ట శిరిడి సాయి నగర్ కాలనీ లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కేకేఎల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పటాకులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్ల స్వామి, వెంకట్ రావు, కృష్ణ, దేవేందర్, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ధార్మిక కార్యక్రమాలతో మనసుకు ప్రశాంతత లభిస్తుంది : వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సాగర్ , రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు బూరుగుపల్లి రామ్మోహన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో కర్మభూమిగా హిందూ ధర్మాన్ని కాపాడే ఏకైక దేశంగా ప్రసిద్ధి చెందిందని అన్నారు. అదేవిధంగా ధార్మిక కార్యక్రమాలతో మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ధైర్యానికి , వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక మన వీర హనుమాన్ అని అన్నారు. వారు చూపించినటువంటి మార్గంలో భక్తి భావనతో, ధైర్యసాహసాలతో సమాజంలో జీవిస్తే ఎంతటి సమస్య అయినా ఎదుర్కోవచ్చని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కపిల్, ప్రభాకర్ రెడ్డి నగర్ అధ్యక్షులు అబ్దుల్ బాకీ, ప్రధాన కార్యదర్శి దత్తు, కూకట్ పల్లీ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ సతీష్ గౌడ్, డివిజన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి నగేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఈసీజీతో ఎన్నో ప్రయోజనాలు

- అనేక రకాల గుండె సమస్యలు గుర్తించొచ్చు,
- యువ వైద్యులకు పలువురు సీనియర్ల సూచనలు,
- ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో రోజంతా ఈసీజీ సదస్సు
- పాల్గొన్న కిమ్స్, యశోద, ఇతర ఆస్పత్రుల సీనియర్ గుండెవైద్యులు

హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఇటీవలి కాలంలో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా చిన్న వయసులో కూడా అనేక మందికి గుండెపోటు వస్తోంది.దానివల్ల మరణాలు కూడా సంభవిస్తున్నాయి. అయితే ఒక సాధారణ ఈసీజీ తీయించుకుని, దాన్ని సరైన వైద్యుడికి చూపించుకుంటే గుండెలో ఉండే అనేక రకాల సమస్యలను గుర్తించవచ్చు. అయితే, మామూలు ప్రజలతో పాటు చాలామంది వైద్యులకు కూడా దీని గురించి అవగాహన ఉండడం లేదు. ఈ నేపథ్యంలో నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో ఒక రోజంతా ఈసీజీ గురించి సుమారు 160 మంది యువ వైద్యులకు బేసిక్ అండ్ బియాండ్ ఈసీజీ పేరుతో ఒక అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ప్రధాన కోఆర్డినేటర్గా ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి కార్డియాలజీ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ. సాయిరవిశంకర్ వ్యవహరించారు. ఇందులో యశోద ఆస్పత్రి సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సి. రఘు, కిమ్స్ ఆస్పత్రి కార్డియాలజిస్టు, ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ డాక్టర్ బి.హయగ్రీవరావు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కన్సల్టెంట్ కార్డియాలజిస్టు డాక్టర్ ముఖర్జీ, యశోద ఆస్పత్రి ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ గురుప్రసాద్, మహావీర్ ఆస్పత్రి కన్సల్టెంట్ కార్డియాలజిస్టు డాక్టర్ వై.శివకుమార్, ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి



డాక్టర్ ఎంవీఎన్ సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా వైద్య నిపుణులు మాట్లాడుతూ, ఒక్క ఈసీజీని సరిగా విశ్లేషించగలిగితే అందులో అనేక రకాల సమస్యల గురించి తెలుస్తుంది. గుండెలో ఉండే పలు రకాల మార్పులను ఈసీజీ సాయంతో సులభంగా గుర్తించవచ్చు. గుండెలో ఉండే ఎలక్ట్రోలైట్ మార్పులు, గుండె వేగం ఉన్నట్టుండి బాగా పెరిగిపోవడం, వివిధ కేసుల్లో ఈసీజీని బట్టి వీటన్నింటినీ ఎలా గుర్తించగలం అన్న విషయాలను సమగ్రంగా వివరించారు. అనంతరం ఇందులో పాల్గొన్న యువ వైద్యులకు ఈసీజీ గురించిన ప్రాథమిక విషయాలతో కూడిన ఒక క్విజ్ కూడా నిర్వహించారు. అపార అనుభవం ఉన్న వైద్యుల నుంచి ఈసీజీకి సంబంధించి ఇన్ని విషయాలు తెలుసుకోగలిగినందుకు ఇందులో పాల్గొన్న 160 మంది యువ వైద్యులు హర్షం వ్యక్తం చేశారు.

## కుటుంబ సర్వేలో పాల్గొనని వారికి మరో మారు అవకాశం...

- ఈ నెల **16** నుంచి ఈ నెల **28** వరకూ దరఖాస్తుల స్వీకరణ
- మల్కాజిగిరి ఉపకమిషనర్ కమిషనర్ రాజు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారికి ప్రభుత్వం మరో మారు అవకాశం కల్పించిం దని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ రాజు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఈనెల 16 నుండి కుటుంబ సర్వే ప్రారంభించామని, ఈ నెల 28 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతోందని తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్ లలోని వార్డు కార్యాలయాలలో సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. మీ దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి, మీ ఏరియా వార్డు కార్యాలయంలోని అధికారులకు అందజేయాలని ఆయన సూచించారు. దరఖాస్తు ఫారాలు వార్డు కార్యాలయాలలో, మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయన్నారు. లేదా ప్రభుత్వ వెబ్ సైట్ ://... నుండి ప్రజా పాలన దరఖాస్తులను డౌన్ లోడ్ చేసుకొని, దరఖాస్తు పూర్తిచేసి మున్సిపల్ కార్యాలయంలో లేదా వార్డు కార్యాలయాలలో అందజేయాలని కోరారు. సర్వేలో పాల్గొనని కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా వచ్చి, తమ వివరాలను అందజేయాలని డీసీ రాజు కోరారు.

## కేసీఆర్ కారణజన్ముడు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి , బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కారణ జన్ముడు అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం కేసీఆర్ జన్మదిన సందర్భంగా మౌలాలి చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ నాయకు లతో కలిసి హ్యాపీ బర్త్ డే...'కేసీఆర్ సార్'... అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మోనార్ భాగ్యానంద్, మహ్మద్ ఉస్మాన్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, నాయకులు అమీనుద్దీన్, ఇబ్రహీం, ఉప్రశీ, రెడ్డి.ఆదినారాయణ ముదిరాజ్, వంశీ ముదిరాజ్, హబీబుద్ధీన్, దుర్గేష్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

## మోచి కులస్తులను గ్రూపు బిలో చేర్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

★రాష్ట్ర సమగర (మోచి) కుల సంఘం నేతలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : చర్మకార వృత్తిని కలిగిన సమగర (మోచి) కులస్తులను దళిత వర్గీకరణలో గ్రూప్ బి లో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర సమగర (మోచి) కుల సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో వారు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాజమౌళి ఇతర నేతలతో కలిసి మాట్లాడారు. 30 ఏళ్లుగా మాదిగ ,మాదిగ ఉపకులాలలో ఉన్న అసమానతలు వర్గీకరణతో తొలగిపోయాయని అన్నారు. ఈ విషయంలో మందకృష్ణ మాదిగ పోరాటం అనిర్వచనీయమని కొనియాడారు. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్రంలో అమలుపరిచి దళితులలోని 57 ఉపకులాలకు న్యాయం చేశారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఉత్తంకుమార్ రెడ్డి, షమీం అక్తర్ కమీషన్ లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ వర్గీకరణతో తమకు విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో అవకాశాలు దక్కుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు ఎస్ దశరథ్, రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, ప్రధాన కార్యదర్శి నోము రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి నింపిన 'శ్రీసత్యహరిశ్చంద్రీయం' పద్యనాటక ప్రదర్శన....




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ః తెలంగాణ ఫిలిండెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో జీపీఎల్ మీడియా వార్షికోత్సవం భారత్వికాస్పరిషత్ కూకట్పల్లిలో ఘనంగా నిర్వహించారు.'శ్రీసత్యహరిశ్చంద్రీయం' పద్యనాటకాన్ని నటీనటులు అద్భుతంగా ప్రదర్శించారు. 1వ హరిశ్చంద్రునిగా డా.జీడీనాయుడు,2వ హరిశ్చంద్రునిగా సోమర ఎర్రిస్వామిచౌదరి, 3వ హరిశ్చంద్రునిగా మోతుకూరి కృష్ణ,నక్షత్రకునిగా జి.మనిపాల్రెడ్డి(తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షులు,మేడ్చల్ మల్కాజ్గిరి), కలకౌశికునిగా దాసరి జయరాం, శిష్యునిగా నాగరాజు,లోహితాస్యునిగా మాస్టర్ షరీఫ్,చంద్రమతిగా సాయిలక్ష్మీచాగంటి(నంది అవార్డు గ్రహీత బళ్ళారి రాఘవ అవార్డు గ్రహీత)-నటించారు. సంగీతాన్ని డా.నామా చంద్రబాబునాయుడు అందించగా,సహకారం టి.శ్రీనివాస్ అందించారు.ఆహార్యం బి.పరమేశ్వర్,రంగాలంకరణ రఘు,జీపీఎల్ మీడియా ఉపాధ్యక్షులు ఇందుకూరి మనోహర్రాజు కార్యక్రమ నిర్వహణ చేసారు. పర్యవేక్షణ అన్యం రామాంజనేయులు నిర్వహించారు.సంస్థ నిర్వాహకురాలు సాయిలక్ష్మీచాగంటి,సెక్రటరీ డా.నామాచంద్రబాబు నాయుడు నాటక కళాకారులనందరినీ సత్కరించారు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR JUDGE CUM II ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS CIVIL COURT, AT : MALKAJGIRI
OS. NO. 79 OF 2025

Between:
V. RAMA NARASINGA RAO &2 Anothers
Rep. By Veluturi Ananth Raghunath ....Plaintiff
AND
The Tehsildar& Others ...Defendants

To,
ALL CONCERNED (Defendant NO. 2)

Please take notice that the Plaintiffs have filed above Suit O.S. No. 79 of 2025 on the file of the Hon'ble II Additional Junior JudgeCum IIAddl Judicial Magistrate Of First Class, Civil Court, At : Malkajgiri seeking Decree of Declaration against the Defendants with respect to Schedule Properties mentioned below and the Hon'ble Court was pleased to permit Plaintiffs to publish case summons through this newspaper against Defendant No. 2 i.e., All Concerned. Take further notice that the above case O.S NO. 79 of 2025 is posted on 3RD MARCH,2025and the Hon'ble Court directed All Concerned to appear in person or through Advocate on the said date at 10:30 a.m. and if failed to do so will be said ex-parte and the matter will be decided according to law and procedure.

SCHEDULE PROPERTY

All that the Appurtenant Land of the Residential House bearing H.No. 1-1-2/114, (PTI NO. 1010109196) on Northern Part of Plot No. 114, in Survey No. 513,514& 525 land admeasuring 93.43 Sq. Yds., or 78.03 Sq. Mtrs., out of 280 Sq. yards or 234.08 Sq. Mtrs., situated at Saipriya colony, Kapra, Medchal-Malkajgiri District, Telangana, and bounded by:- North : Neighbor's Land South: Middle part of H.no. 1-1-2/114, on Middle Part of Plot No.s 114 & 120 East :30'0" Wide road, West House on Plot no. 113 & 121

// BY ORDER OF COURT //
S V VANSHI KRISHNA
S. DEEPA SREE & U SUMEDH
ADVOCATES
SVRKLAW ASSOCIATES
307, 3rd Floor, Babukhan Estates, Basheerbagh, Hyderabad- 50001
Cell: 8919448958

# బిఎన్‌రెడ్డినగర్‌లో ఘనంగా కే.సి.ఆర్ పుట్టిన రోజు వేడుకలు

- వైదేహినగర్ నార్త్ పార్క్‌లో వృక్షార్చన
- మిఠాయిలు పంచి సంబురాలు చేస్తున్న బి.ఆర్.ఎస్ శ్రేణులు
- ప్రపంచ చరిత్రలో అరుదైన మహా నాయకుడు
- రైతు బంధు తెలంగాణ బాపు కె.సి.ఆర్
- బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పద్నాలుగు సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు, తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు సుధీర్ఘ పాలన ను ప్రజలకు అందించి తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలను ఒక తాటిపైకి తీసుకొచ్చిన కే.సి.ఆర్ ప్రపంచ చరిత్రలో మహా నాయకుడు అని, రైతు బంధు తెలంగాణ బాపు అని బి.ఆర్.ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఉద్యమ సారధి కె.సి.ఆర్ పుట్టిన రోజు వేడుకలు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో వైదేహినగర్ నార్త్ పార్క్‌లో మొక్కలు నాటి, మిఠాయిలు పంచి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కటికరెడ్డి అరవింద్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని సాధించిన గొప్ప నాయకుడు, ప్రజా హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఉద్యమ నేత కే.సి.ఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం తన రాజకీయ జీవిత లక్ష్యంగా మార్చుకున్న కేసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఆ దిశగా ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్‌కుమార్ చౌదరి, ముద్దగౌని సుమన్‌గౌడ్, సామ బుచ్చిరెడ్డి, గడ్డం మల్లేష్‌గౌడ్, ముద్దగౌని సతీష్‌గౌడ్, గంగం శివశంకర్, నక్క వెంకటస్వామి యాదవ్, ముప్ప సతీష్‌చౌదరి, గొరిశెట్టి మనోజ్, సండడి సందీప్‌రెడ్డి, దయాకర్ ముదిరాజ్, కాజా శ్రీనివాస్, యంజాల బిక్షపతి, తరుమలేష్, నరేందర్‌గౌడ్, రషీద్, టిఆర్ఎస్‌వి మధు, కొట్టం శివ యాదవ్, కొంగర నరేష్, పారంద శ్రీకాంత్, నిర్మలాదేవి, వర్ధని, వాణి, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, ఎస్‌రెడినగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు సామంతుల మల్లారెడ్డి, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు, పి. కృష్ణ, వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు వెంకటాచలం, మారుతీనగర్ కాలనీ సెక్రటరీ వెంకట్‌రెడ్డి, గాయత్రినగర్ కాలనీ ఫేస్ - 2 అధ్యక్షులు రాజుగౌడ్, పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీశైలం, గౌతమినగర్ కాలనీ సెక్రటరీ బోళ్ల శ్రీకాంత్, సౌభాగ్యనగర్ కాలనీ అధ్యక్షులు రామాంజనేయులు, సాగర్ కాంప్లెక్స్ కాలనీ మాజీ అధ్యక్షులు శంకర్‌రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ రూపకర్త కెసిఆర్

- ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు
- కెసిఆర్ జన్మదినంగా పలు సేవా కార్యక్రమాలు
- కెసిఆర్ జన్మదిన సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు కార్మికులకు చీరలు పంపిణీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పాలన కొనసాగించి, బంగారు తెలంగాణగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు.సోమవారం ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో గోదా కృష్ణ ఫంక్షన్ హాల్ లో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పురోహిత బృందంతో ఆశీర్వాదాలు, పాస్టర్ బృందం ఇమామ్ బృందం వారు కేసీఆర్ గారి కోసం ప్రత్యేక ప్రార్థన చేశారు. సుమారు 50 మంది వరకు రక్త దానం చేశారు. అనంతరం హరితహారం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. జిహెచ్ఎంసి మహిళా సిబ్బందికి సుమారు 100 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ నాయకులు స్వరూప, రాణి, త్రివేణి, సాయి గౌడ్ , అమర్, సురభి రమేష్ , అరవింద్ పాండుగౌడ్, రమేష్, సిల్వర్ మనీష్, జగదీష్, సమ్మద్, ప్రీతి , రాజు , నరేష్ తదితరులు పాల్గొన్నారు



# హైదరాబాద్‌లో ఎత్తైన ఆకాశహర్మ్యం ప్రణవ వన్ ఫేజ్-2కు భూమిపూజ



హైదరాబాద్, ఫిబ్రవరి 2025: నగరంలో మరో ఎత్తన ఆకాశహర్మ్యం రూపుదిద్దుకుంటోంది. ప్రణవ గ్రూప్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ప్రణవ వన్ హైదరాబాద్ ఫేజ్-2 కు సోమాజిగూడలో భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రణవ గ్రూప్ చైర్మన్ రవి కుమార్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రపంచ స్థాయి క్లబ్ హౌస్ ప్రారంభం కూడా జరిగాయి. ఈ ప్రాజెక్ట్ 95 సూపర్ లగ్జరీ నివాసాలు, హరిత నిర్మాణ శైలి, ఆకర్షణీయమైన డిజైన్ తో రూపుదిద్దుకుంటోంది. ఫార్మ్-టు-టేబుల్ కాన్సెప్ట్, గ్రీన్ టెక్నాలజీ, ప్రపంచ స్థాయి సౌకర్యాలు దీని ప్రత్యేకతలు. సోమాజిగూడలో విజయవంతమైన ప్రణవ వన్ ఫేజ్-1 కు కొనసాగింపుగా, ఈ ప్రాజెక్ట్ సెంట్రల్ హైదరాబాద్లో అత్యుత్తమ విలాసవంతమైన నివాసంగా నిలవనుంది

# నోటు పుస్తకాల పంపిణీ



మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసారు. పిల్లలకు నోటు పుస్తకాల పంపిణీ చేసారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువనేత జయసింహ, డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ యాదవ్,ఎం.ప్రభాకర్ బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు హిమాయత్ నగర్ డివిజన్ లబ్ధిదారులకు కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్, తహసిల్దార్ సంధ్యారాణి లు చెక్కులను పంపిణీ చేశారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు రెండు కల్యాణ లక్ష్మి, రెండు షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వం అందించే ఈ సహకారం పేదల ఇండ్లలో శుభకార్యాలకు కొండంత అండగా నిలుస్తాయని అన్నారు. అర్హులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్పకుండా లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు అంబికా, సుజాత, ఫర్జానా, నఫీసా బేగం లు ఎమ్మెల్యే, కార్పొరేటర్, తాసిల్దార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియ రాజ్, సంజీవరెడ్డి, అశ్విన్, ఓం ప్రకాష్, మోషిన్, జైస్వాల్, సందీప్, శివ, శేఖర్, తాహిర్, జగదీష్, పాషా తదితరులు పాల్గొన్నారు

## బాహ సే ఇండియా 2025: నర్సాపూర్‌లో ఏటీవీ రేసింగ్ సందడి



హైదరాబాద్, ఫిబ్రవరి 2025: ప్రపంచ ప్రఖ్యాత బాహ సే ఇండియా 2025 ఈనెల 20 నుంచి 23 వరకు మెదక్ జిల్లా నర్సాపూర్లోని బీవీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ)లో జరగనుంది. సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్ (ఎస్ఏఈ), శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఈవెంట్లో 82 జట్లు, 2,500 పైగా ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొననున్నారు. బాహ సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బాలరాజ్ సుబ్రమణియం తెలిపిన ప్రకారం, ఇది ఆల్-టెర్రైయిన్ వాహన (ఏటీవీ) రేసింగ్ ఛాలెంజ్. యువ ఇంజినీర్ల డిజైన్, నిర్మాణ నైపుణ్యాలను పరీక్షించే ఈ పోటీలో వోల్వో, డైమ్లర్, టాటా మోటార్స్, మహీంద్రా తదితర ప్రముఖ ఆటోమోటివ్ కంపెనీలు పాల్గొంటాయి. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ, ఈ ఈవెంట్ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పరీక్షించే ప్రాముఖ్యతను తెలియజేశారు. బ్రేక్, యాక్సిలరేషన్, సస్పెన్షన్, మాన్యువరబిలిటీ టెస్టులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం యువ ఇంజినీర్లకు అంతర్జాతీయ ఆటోమోటివ్ రంగంలో అవకాశాలను అందించనుంది.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వనస్థలిపురం శాఖలో ఘనంగా పాదపూజ మహోత్సవం

- శ్రీ చైతన్యలో విద్యతో పాటు విలువలు, సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట
- శ్రీ చైతన్య దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జీ.ఎం టి.సతీష్
- సంస్కారం తోడైనపుడే ఆ చదువుకు సార్ధకత : ప్రిన్సిపాల్ శ్రీనివాస్






వనస్థలిపురం,మేజర్.న్యూస్: వనస్థలి పురం శ్రీ చైతన్య పాఠ శాలలో సోమవారం భారతీయ సంస్కృతిని, సంప్ర దాయాలను ప్రతిబింబించే విధంగా పాదపూజ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ చైతన్య దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జీ.ఎం టి. సతీష్, ఆర్. వెంకట్‌రెడ్డ, అకాడమిక్ కో ఆర్డినేటర్ జితే ందర్, అకాడమిక కో ఆర్డినేటర్ కామేశ్వరిలు హాజరయ్యారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏ.జీ.ఎం సతీష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు విద్యార్ధుల్లోని నైతిక విలువలను, వినయ విధేయతలను పెంపొందించే విధంగా సంస్కృతి సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తుందని, బాల్యంలోనే విద్యార్ధులు ఆ గుణాలు పెంపొదించుకోవాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు అభినందనలు, విద్యార్ధులకు దీవెనలు అందించారు. ప్రధాన అధ్యాపకులైన పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి తరం విద్యార్ధులు పూర్వ తరం విద్యార్ధుల నుండి అలవర్చుకోవలసిన మంచి గుణాలను గురించి వివరించారు. తల్లిండ్రులు, గురువుల యొక్క ప్రాధాన్యతను తెలుపుతూ విధ్యార్ధులు తల్లిదండ్రులు పట్ల, గురువుల పట్ల ప్రవర్తించవలసిన తీరును తెలిపారు. గురువులు, తల్లిదండ్రుల విలువలను గుర్తించని చదువుల వల్ల ప్రయోజనం లేదని, సంస్కారం తోడైనపుడే ఆ చదువుకు సార్ధకత లభిస్తుందని, వారిని ఉన్నత స్ధాయికి తీసుకువె ళ్తుందని హితువు పలికారు. కార్యక్రమంలో ప్రధానంగా విద్యార్ధులు తమ తల్లిదండ్రులకు పసిడి కలశాలతో పాదాలు కడిగి వారి దీవెనలు అందుకున్నారు. పిల్లల పాద పూజా కార్యక్రమంతో తల్లిదండ్రులు ఆనందంతో ఉప్పొంగి పోయారు. కనుల విందుగా సాగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డీన్ మహేష్, సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ రమేష్, ఏ.ఓ మల్లేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్ధులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు




నాచారం, మేజర్‌న్యూస్ :ఘనంగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టిన రోజు వేడుకలు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టిన రోజును పురస్కరించుకొని నాచారం డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో అనుఫర్నిచర్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిధిగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు విఠల్ యాదవ్, గౌడెల్లి రామకృష్ణ ,భూపాల్‌రెడ్డి, రాంచందర్, రాజబాబు, సంజన్న, కట్ట బుచ్చన్నగౌడ్, వీరాంజనేయులు, గణేష్ , భాను, అశోక్, ఈశ్వర్, నర్సింగరావు, బాలరాజు, విష్ణు, శేఖర్‌రెడ్డి, రమేష్ , బాల్‌రెడ్డి, కుమార్, స్వామి, హరీష్ , వాసు, నరసింహ, రఫీక్, బొట్టు మల్లి, యూసుఫ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదినం ... తెలంగాణకు దుర్దినం

**తొలగించిన 26 బీసీ కులాల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆరోపణ**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణలోని బీసీ జాబితా నుండి 26 కులాలను తొలగించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమ కుటుంబాలకు తీరని ద్రోహం చేశాడని తొలగించబడిన 26 బీసీ కులాల పోరట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల రామకృాఎష్ణ ఆవేదన చెందారు. కెసిఆర్ జన్మదిన తెలంగాణకు దుర్దినంగా మారిందని అన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆళ్ల రామకృాఎష్ణ ఇతర బీసీ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం విడిపోతే బీసీలు ఓసీలు అవుతారా అని ప్రశ్నించారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి కి, బీసీ ల పట్ల కనీస అవగాహన లేకపోవడం దురదృా ఎష్టకరమన్నారు. ప్రాజెక్టుల పేరుట లక్షల కోట్లు దోచుకొని రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల్లో ముంచిన మేధావి అని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తెలంగాణ ప్రజలు నమ్మే అవకాశం లేదని అన్నారు. దేశంలో కుల గణనను వ్యతిరేకిస్తున్న బిజెపిలో చేరుద్దని పిలువునిచ్చారు. బిసి , పార్లమెంటు సభ్యుడైన ఈటెల కుల గణన కు చట్టబద్ధత లేదని విమర్శించడం తనకు తగదని హితోపదేశం చేశాడు. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా తొలగించిన 26 కులాలను బీసీ జాబితాలో చేర్చుతామన్న కాంగ్రెస్ కు తామంతా రుణపడి ఉంటామని అన్నారు. ప్రజారంజక కాంగ్రెస్ ప్రభుత్వానికి విపక్ష పార్టీలు సహకరించాలి తప్ప ప్రజలను రెచ్చగొట్టడం తగదని అన్నారు. బిజెపి, బీఆర్‌ఎస్ పార్టీలు తమ రెండు నాలుకల ధోరణిని మార్చుకోకుంటే ప్రజల చేతిలో భంగపాటు తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా కెసిఆర్ ప్రభుత్వ అవినీతిని ప్లకార్డులపై ప్రదర్శిస్తూ తమ నిరసనను తెలిపారు. సమావేశంలో బీసీ నాయకులు కంద్రింగుల కృాఎష్ణ ప్రసాద్, మల్లుల చంద్రశేఖర్, బొందరి రమణమూర్తి, భాస్కర్ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# నా జీవితం ప్రజా సేవకే అంకితం - భవాని శంకర్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. నాకు ఊహ తెలిసిన నాటి నుండి అమ్మకు తోడుగా ఉంటు ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటు వారి సేవకే పెద్ద పీట వేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్ ఉద్ఘాటించారు. భవాని శంకర్ జన్మదినం సందర్భంగా కృష్ణ నగర్‌లోని సాయి సరస్వతి హైస్కూల్‌లో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేతలు తీసుకవచ్చిన ప్రతీ కేక్‌ను భవాని శంకర్ కట్ చేసి అక్కడ ఉన్న వారికి తినిపించుకుంటు తన ఆప్యాయతను పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రహ్మత్‌నగర్ డివిజన్ ప్రజలు రెండు సార్లు తన తల్లి బండపల్లి చంద్రమ్మను ఆదరించి కార్పొరేటర్ ఎన్నికల్లో విజేతా నిలబెట్టడం నేను ఎన్నటికి మరచిపోలేనని పేర్కొంటు నాకు ఊహ తెలిసిన నాటి నుండి అమ్మకు తోడుగా ఉంటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సాధ్యమైనంత త్వరలో పరిష్కారం లభించే విధంగా కృషి చేయడమే నేను నేర్చుకున్న రాజకీయం అని పేర్కొన్నారు. ఆ నాటి నుండి నేటి వరకు రానున్న భవిష్యతులో సైతం మా కుటుంబాన్ని ఆదరిస్తున్న రహ్మత్‌నగర్ డివిజన్ ప్రజల సేవకే అంకితమౌతానని భవాని శంకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు గ్యార నాగరాజు, జాఫర్ హుస్సేన్, అరుణ్ గౌడ్, రవీందర్ రెడ్డి, మేఘన పద్మ, రాంబాబు, సువర్ణ, సుందర్ రాజ్, శివ, మలాకీ, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జి.పి.కె. ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరుగుతున్న జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు బీఆర్‌ఎస్ భవన్‌కు బైక్ ర్యాలీని డివిజన్ అధ్యక్షులు రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ కాలనీ అధ్యక్షులు బాలి రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మహేందర్, అంబులెన్స్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదిన సందర్భంగా బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకులు మిద్దె సురేష్ ఆధ్వర్యంలో సీటి సెంట్రల్ లైబ్రరీలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా పాల్గొన్ని కేసిఆర్ ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని కోరుతూ కేక్ కట్ చేసి పోటీ పరీక్షల పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇవ్వడము జరిగింది కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరము పైన అవుతున్న ఉద్యోగాల భర్తీ చేయడము లేదు వెంటనే ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరంతరము బీఆర్‌ఎస్ పార్టీ నిరుద్యోగుల తరవున పోరాడుతుందని తెలిపారు.

# నందనవనంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినావురం డివిజన్ నందనవనం లక్ష్మీ హోటల్ వద్ద బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్య క్షుడు సత్యం చారి ఆధ్వ ర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ వ ుు ఖ్య వ ుం త్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడు కలను ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా నందన వనం ప్రభుత్వ పాఠ శాలలో మొక్కలు నాటారు. అనంతరం పార్టీ కార్యకర్తల నడుమ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మనాయక్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి జనాభా లెక్కలు మళ్ళీ చేయాలి

**మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ**



హైదరాబాద్,మేజర్ న్యూస్ :ఉమ్మడి రాష్ట్రం లోనే సుమారు 17శాతం ఉన్న ఎస్సి లు తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు నాటికి 20శాతనికి పెయిగింది. ఐతే ఇప్పుడు ఎస్సికాంగ్రెస్ పార్టీ రెడ్లు మా జనాభా ను చూపించి అందులో మాలల జనాభా ను తక్కువ చేశారు. కనుక ఎస్సి ల జనాభా మొత్తం రాష్ట్రము లోని అన్ని గ్రామాలకు, నాగరాల్లో ఐతే కాలనిలో కి వెళ్లి ప్రతీ కుటుంబం లెక్కలు తీయాలనీ మాల మహానాడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. జస్టిస్ శామీమ్ అక్తర్ కు ఇచ్చిన ఎస్సి ల శుద్ధ తప్పు కాబట్టి మళ్ళీ ఎస్సి ల కులగనన తో పాటు వర్గీకరణ అమల్లో ఉన్న కాలంలో ఏ కులం ఎక్కువ లబ్ది పొందిన తో కూడా చెప్పాలని శ్రీకృాఎష్ణ డిమాండ్ చేశారు.అసలు సిసలు లెక్కలు తేలిన తరువాత నే వర్గీకరణ అంశం పైన ముఖ్యమంత్రి ఇతర మంత్రులు మాట్లాడాలని. అలాగే ఎన్నికల్లో మాలల సత్తా చాటి ఈ కుల ఉన్మాదుల మతోన్మాదులకు తగిన శాస్త్రీ చేయాలనీ తెలుగు, తెలంగాణా రాష్ట్ర మాల లకు శ్రీకృాఎష్ణ పిలువునిచ్చారు.

# పదేళ్ల జనరంజక పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి తుదకు తన ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి 'కేసీఆర్' తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం కేసీఆర్ పుట్టినరోజు పురస్కరించుకుని మల్కాజిగిరి చౌరస్తాలో ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి, బిఆర్ ఎస్ కార్పొరేటర్ లు,నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్టింగ్ చేసి కేసీఆర్ కు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుప త్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కేసీఆర్ పదేళ్ల జనరంజక పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చెందింద న్నారు. కేసీఆర్ చేపట్టిన సంక్షేమం పథకాలు, అభివృాఎద్ధి కార్యక్రమాలను చూసిన ప్రజలు, మళ్ళీ కేసీఆర్ తెలంగాణ రాష్టానికి ముఖ్య మంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపా రు. కేసీఆర్ ను మళ్ళీ సీఎం చేసేందుకు ప్రతి ఒక్కరూ సైనికులుగా పని చేయాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ కార్పొరేటర్ లు మేకల సునీతరాముయాదవ్, ఏకే మురుగేశ్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకు లు రావుల అంజయ్య, ఎన్.వీరేశంయాదవ్, ఎన్.జగదీష్ గౌడ్, జేఏసీ వెంకన్న, , జీ కే హనుమంతురావు, మేకల రాము యాదవ్, మధుసూదన్ రెడ్డి, భాగ్యానంద్ రావు, సయ్యద్ ఖలీల్, అమీనుద్దీన్, ఇబ్రహ్మీం,వంశీ ముదిరాజ్, శేఖర్ గౌడ్, భైరు అనిల్, తదితరులు ఉన్నారు.

# నియోకవర్గంలోని ప్రతి కాలనీకి సీసీ రోడ్డు నిర్మాణమే లక్ష్యం

## మియాపూర్ డివిజన్‌లో సీసీ రోడ్లు, వరద నీటి కాలువ పనులకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.సోమవారం నియోజకరవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డు లో రూ. శ్రీల గార్డెన్, జయప్రకాష్ నారాయణ నగర్, టిఎన్ నగర్ కాలనీలలో రూ. 5 కోట్ల 60 లక్షల అంచనావ్యయం తో చేపట్టబోయే వరద నీటి కాలువ, సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృాఎద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకుశక్తివంచన లేకుండా కృాఎషి చేస్తానని ఆయన తెలిపారు.నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృాఎద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## ఆసుపత్రిలో రోగులకు ,అంగన్ వాడిలో చిన్నారులకు పండ్లు పంపిణీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ స్వర్శ ఆసుపత్రిలో పేషంట్లకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పండ్లను పంపిణీ చేశారు.అనంతరం అంగన్ వాడి కేంద్రంలో చిన్నారులతో కలిసి సాయిబాబా కేక్ కట్ చేసిన కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.అనంతరం పిల్లలకు కేక్ తినిపించి అనంతరం పండ్లను పంపిణీ చేశారు.అనంతరం సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, దార్గుపల్లి నరేష్, సతీష్ ముదిరాజ్, జగదీశ్,డాక్టర్ సుదర్శన్, నారాయణ, రమేష్ గౌడ్,బిక్షపతి, యాదగిరి, నరేష్ సింగ్,మధు,పరమేష్,అలీం, ఖాదర్ ఖాన్, మక్ బూల్, బాలమణి,మాధవి,తాహెర్, బురాన్,సయ్యద్ అజీజ్, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



# కే.సి.ఆర్‌కు సాయికుమార్ సూర్య వంశీ శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్‌ను తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు సాయికుమార్ సూర్య వంశీ మర్యాద పూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రవెల్లిలోని ఫామ్ హౌజ్‌లో కెసిఆర్‌ను స్వయంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసిన సాయి కుమార్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ పోరాటాల గడ్డపై ఉద్భవించిన వీర పుత్రుడు, స్వరాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడు, బంగారు తెలంగాణ కోసం పాటుపడుతున్న అవిశ్రాంత శ్రామికుడు కెసిఆర్ అని అలాంటి మహా నాయకుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు డిఎస్ఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: టిపిసిసి సెక్రెటరీ డిఎస్ఆర్ దాడిగ సందీప్ పుట్టిన రోజు సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త నాగులూరి సాయిబాబా సందీప్‌కు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాలనీలో సమస్యలు పరిష్కరించాలని వినతి



కాప్రా,మేజర్ న్యూస్..డాక్టర్ ఎఎస్ రావునగర్ కాలనీలో నెలకోన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిహెచ్ ఎంసీ కాప్రా ఈఈ నాగేందర్ కు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,ఈసీఐఎల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటీవ్ హౌస్ కన్ స్ట్రక్షన్ సోసైటీ సెక్రటరీ సోమయ్యాచారి లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో నూతన భూగర్భ డ్రైనేజీ వ్యవస్త పైప్ లైన్,బిటి రోడ్ల నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు అజీజ్,లింగస్వామి తదితరులు పాల్గోన్నారు.

# జర్నలిస్టు యూనియన్ డైరీని ఎమ్మెల్యేకు అందజేత



కాప్రా,మేజర్ న్యూస్..టీయూడబ్ల్యూజే-ఐజేయూ జర్నలిస్టు యూనియన్ జిల్లా కమిటీ అధ్యర్యంలో రూపోందించిన నూతన సంవత్సర డైరీని సోమవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి యూనియన్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రామిరెడ్డి,రాష్ట్ర నాయకులు మల్కయ్య,జిల్లా నాయకులు కేసి మోహన్,పల్ల మహేందర్ రెడ్డి,చంద్రమౌళి,శ్రీనివాస్ గౌడ్,కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్,ఉపాధ్యక్షులు ఎండీ అక్బర్,సీనియర్ జర్నలిస్టులు సహదేవచారి,చంద్రమౌళి,శనిగరం అశోక్,సీర శ్రీనివాస్,శ్రీధర్ రావు,శ్రీనివాస్, శివాజీ,బాలాజీ తదితరులు పాల్గోన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల మరణించడంతో సోమవారం సైనిక్ పురి వారి నివాసంలో మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,వెంకట్ రెడ్డి,నీలంరెడ్డిలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలి : డి.ఎం.హెచ్.ఓ. డా. జె. వెంకటి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఆరోగ్య సిబ్బంది,ఆరోగ్య,ఆశా కార్యకర్తలు నిరంతరం ఇళ్ళను సందర్శించి,ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించి,అవసరమైతే సమీప ఆరోగ్య కేంద్రాలకు తరలించి ప్రాథమిక వైద్య చికిత్సలు అందించాలని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జె. వెంకటి అన్నారు. సోమవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పురానాపూల్‌లో,పన్నిపుర క్లస్టర్ పరిధిలోని ఆరోగ్య సిబ్బందికి,సూపర్‌వైజర్లకు ,మెడికల్ ఆఫీసర్లకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రతి ఒక్కరూ విధులను బాధ్యతగా నేరవేర్చాలని, అందరికి ఆరోగ్య సేవలు అందించాలన్నారు. గర్భిణీ స్త్రీలు అందరిని 12 వారాలోపే నమోదు చేయాలని,వారికి గర్భినీ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరుగుటలకు ప్రొత్సహించి తగిన కృసి చేయాలన్నారు. పుట్టిన వెంటనే ,సమయానుకూలంగా అవసరమైన టీకాలు ఇవ్వాలని, ఆరోగ్య,ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి మాతా,శిశు సంరక్షణ సేవలు, 30 సంవత్సరాలు పైబడిన వారందరికి రక్తపోటు,మధుమేహదం,క్యాన్సర్ వ్యాధులను గుర్తించుటలకు స్క్రీనింగ్ నిర్వహించి,అనుమానితులను ఆరోగ్య కేంద్రాలకు తరలించి,వైద్యాధికారిచే నిర్ధారించితగిన చికిత్స అందించాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి, కుష్ఠ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డా. శశికళ,పన్నిపురా క్లస్టర్ పరిధిలోని మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ 87, 90,95,103,191,223, అలాగే బాచుపల్లి సర్వే 186, 292 లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని సోమవారం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో జరుగుతున్న ప్రభుత్వ భూమి కబ్జాల గురించి అనేక సార్లు పిర్యాదు చేయడం జరిగింది. కానీ ఎవరు ఆ సమస్యలపై స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తుంటే సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే అటి కబ్జాలను ఆపాలని లేదంటే అదే సర్వే నెంబర్లోని ప్రభుత్వ భూమిని పేద ప్రజలు ఆక్రమిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృాఎషి చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం నుండి వచ్చిన పలు డివిజన్ల ప్రజలతో కలిసి వారి సమస్యలనూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల వాసులు తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి కృాఎషి చేయాలని కోరారు. సమస్యలపై శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి, తన దృాఎష్టికి వచ్చే ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని, సమస్యల పరిష్కారంతోపాటు



ప్రజా అవసరాలకు అనుగుణంగా మాలిక వసతులు కల్పించేందుకు కృాఎషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన 'కల్చరల్ వాక్'..!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ట్రెడిషినల్ కల్చరల్ వాక్–శీర్షికన హరిహర కళాభవన్ సికింద్రాబాద్‌లో ష్యాషన్‌షో నిర్వహించారు.రెండు తెలుగు రాష్ట్రాలనుండి 30కి పైగా మహిళలు అందమైన చీరలపై చక్కటి పెయింటింగ్స్ తో క్యాట్ వాక్ చేస్తూ సందడి చేసారు. మెరిసారు.ప్రలాఖ్ హీల్ ఫౌండేషన్, అపర్ణాఫైన్ ఆర్ట్స్ ఫౌండేషన్,మానస ఆర్ట్ థియేటర్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ (రి) ,గాయని ఆమని, ఫ్యాషన్ డిజైనర్ ఎం.ఉమా,ఫ్యాషన్ డిజైనర్ తిరునగరి శ్రీపల్లవి,వీవీలక్ష్మీదుర్గా ఫ్యాషన్ డిజైనర్,ప్రవల్లిక గుంటూరి ఫ్యాషన్ డి జైనర్ అతిథులుగా పాల్గొన్నారు. ప్రలాఖ్ హీల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు–డాక్టర్.పి.ఐశ్వర్య(మిస్ గ్లోబల్ ఇండియా టాప్ 15),పి.అనిమిష,పి.అపర్ణ,పి.అప్పలరాజు ఈ వేడుకను నిర్వహించారు.మానస ఆర్ట్‌థియేటర్స్ రాఘుశ్రీ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# అడ్డాల వద్ద ఇసుక సప్లై చేసే వారి సమస్యలను పరిష్కరించండి

## పీఏసీ చైర్మన్ గాంధీకి వినతి పత్రం సమర్పించిన బిల్డింగ్ మెటీరియల్ సప్లై అసోసియేషన్ సభ్యులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని అడ్డాల వద్ద ఇసుక బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేస్తున్న వారిపై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీని కలిసి వినతిపత్రం అందజేశారు. నిరుపేద వారమైన తాము గత కొంతకాలంగా అడ్డాల వద్ద ఇసుకను పోసుకొని బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేస్తూ జీవనోపాధి పొందుతున్నామని చెప్పారు. ఇసుకను బిల్డింగ్ మెటీరియల్ను ట్రాక్టర్ల ద్వారా చిన్నచిన్న ఇంటి నిర్మాణాలకు సప్లై చేస్తుండగా గత రెండు మూడు రోజులుగా ఎస్ఒటి పోలీసులు మా అడ్డాలపై దాడి చేసి ట్రాక్టర్లను పట్టుకొని కేసులు పెడుతున్నారని వాపోయారు. మా కుటుంబం బాలు ఈ వ్యాపారం పై ఆధారపడి ఉన్నాయని మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నేడు జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విద్యా విధానంపై బహిరంగ విచారణ–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః విద్యా విధానంపై హైదరాబాద్ జిల్లాలో తెలంగాణ విద్యా కమీషన్ బహిరంగ విచారణ (పబ్లిక్ హియరింగ్) మంగళవారం ఉదయం 10.30 గంటలనుంచి మధ్యాహ్నం 1.30 గంటలవరకు జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ విచారణ రాష్ట్ర విద్యా కమీషన్ చైర్‌పర్సన్ ఆకునూరి మురళిగారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని,సంబంధిత శాఖల అధికారులు తప్పని సరిగ్గా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రకటనలో కోరారు.

# యూనియన్ రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

## టియుడబ్ల్యూజే 143 రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్‌కే దయాసాగర్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ సారథ్యంలో టి జెఎఫ్ ఉద్యమ సంఘంగా ,తదనంతరం టి యు డబ్ల్యూ జే గా రూపాంతరం చెంది క్రమ శిక్షణ గల సంఘంగా ముందుకు సాగుతున్న విషయం సభ్యులందరికీ తెలిసిందే. యూనియన్ కూకట్ పల్లి కార్యవర్గం రద్దయిన నేపథ్యంలో నూతన కార్యవర్గం నియామక ప్రకటన తాజాగా రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ,ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ ల చేతులమీదుగా వెలువడింది అని రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్కే దయసాగర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గత కమిటీ పనితీరు సరిగా లేనందున, ఇతర వ్యవహారాలను దృాఎష్టిలో పెట్టుకొని పని చేసే బాధ్యులకు ఇక్కడ బాధ్యతలు అప్పగించాలని రాష్ట్ర కమిటీ గత కొంతకాలం క్రితమే నిర్ణయం తీసుకుంది. ఈ విషయం సభ్యులందరికీ తెలుసు .టీజేఎఫ్ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు అవకాశం ఇస్తే బాగుంటుందని రాష్ట్ర కమిటీ ఒక నిర్ణయానికి వచ్చిన నేపథ్యంలో కమిటీ ప్రకట కూకట్ పల్లి చెందిన యూనియన్ సీనియర్ నాయకులు రాష్ట్ర కమిటీ దృాఎష్టికి తీసుకెళ్ళి వారికి బాధ్యతలు ఇప్పించడం జరిగింది. త్వరలో యూనియన్ మొదటి నుంచి పని చేస్తున్న క్రియాశీలక సభ్యులందరితో చర్చించి మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాం. అయితే ఇక్కడి సంఘంలో సభ్యులుగా ఉన్న ఒకరిద్దరు ..సభ్యులు కానీ మరి కొందరిని తీసుకెళ్ళి రాష్ట్ర అధ్యక్షుల ని కలిసి తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేయడం జరిగింది. ఇలాంటి చర్యలు యూనియన్ నియమావళికి విరుద్ధంగా, క్రమశిక్షణ రహితంగా ఇష్టానుసారంగా అనని మాటలను అన్నట్లు ప్రచారం చేసి మానసిక



ఆనందం పొందుతున్న వారిని ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని రాష్ట్ర కమిటీ తెలియజేస్తుంది. యూనియన్ అంతర్గత వ్యవహారాలను అంతర్గతం గా చర్చించుకోవాలి తప్ప బహిర్గత పరిచి క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. అంతేకా కుండా యూనియన్ నియమావళికి విరుద్ధంగా సోషల్ మీడియాలో సంఘ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తూ నూతన కమిటీ రద్దయినట్లు ప్రకటన చేయటం ఆక్షే పనీయం. యూనియన్ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండని వారు యూనియన్ లో స్థానం ఉండదనే విషయాన్ని తెలుసుకుంటే మంచిది అని అన్నారు. సంఘ నియమావళిని ఇదే రకంగా ఉల్లంఘించిన ఎడల వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని సభ్యత్వాన్ని రద్దు చేయడం జరుగుతుందననే విషయాన్ని వెల్లడిస్తూ, త్వరలోనే టీయూడబ్ల్యూజే సభ్యులుగా ఉన్న అందరం కలిసి పూర్తిస్థాయి కమిటీని నిర్మించుకుందామని ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర బాధ్యులుగా కొనసాగుతున్న మేము వెల్లడిస్తున్నాము తెలిపారు. ఈ ప్రకటన వెలువడిన తర్వాత సైతం ఎవరైనా సోషల్ మీడియా వేదిక ద్వారా తప్పుడు ప్రచారం చేస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నాము అని అన్నారు.

# కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రదాత బంగారు తెలంగాణ నిర్మాత, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా సోమవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజులు వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజులు కేసీఆర్ ను సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# హాస్టళ్ళ నిర్వాహకులు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

## -ఎస్ఆర్ నగర్ ఏసీపీ పి.వెంకట్రామన్




అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రైవేటు హాస్టళ్ళ నిర్వాహకులు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్ఆర్ నగర్ ఏసీపీ పి.వెంకట్రామన్ స్పష్టం చేశారు.వెస్ట్ జోన్ డీసీపీ ఎస్ఎం విజయ్ కుమార్ పర్యవేక్షణలో 127 వుమెన్స్ హాస్టళ్ళ యజమానులతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ వుమెన్స్ హాస్టళ్ళ నిర్వాహకులు అందులో ఉండే మహిళల భద్రతకు పెద్దపీట వేయాలన్నారు.అందుకోసం పరిసరాలన్నీ కవర్ అయ్యేలా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడంతోపాటు వాటిని సక్రమంగా నిర్వహించాలన్నారు.కనీసం మూడు నెలల డేటా బ్యాకప్ ఉండాలన్నారు.హాస్టల్ పరిసరాలంతా మంచి వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు.సెక్యూరిటీ గార్డు నిత్యం పహార కోసం ఉంచాలన్నారు.హాస్టళ్ళో ఉండే మహిళలను కలవడానికి వచ్చే వారి వివరాలను విజిటర్స్ వుస్తకంలో సరిగ్గా నమోదు చేయాలన్నారు.వుస్తక నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.హాస్టల్ లో పనిచేసే సిబ్బంది నేపథ్యం తప్పక ధ్రువీకరించుకోవాలని సూచించారు.అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సత్వరమే సమాచారం ఇవ్వాలన్నారు.సూచనల అమలులో విఫలమైతే హాస్టళ్ళ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ సీఐ టి.శ్రీనాథ్ రెడ్డి,డీఐ గోపాల్,డీఎస్ఐ సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల భారీ ధర్నా



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఆఫీస్ సబార్డినేటర్స్, రెవెన్యూ శాఖతో పాటు, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది విఆర్ఎలను ప్రభుత్వం సర్దుబాటు చేసింది. మిగతా 3,797 మంది విఆర్ఎ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 15 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేస్తుంది అని ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ రోజు ఇందిరా పార్క్ వద్ద వేలాదిమందితో పెద్దయెత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు నిరుద్యోగ జేఏసి ఛైర్మన్ నీల వెంకటేష్, విఆర్ఏ వారసుల జేఏసి అధ్యక్షులు ఆంజనేయులు నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికీ 70వేల ఉద్యోగాలు ఇచ్చారు. ఇవి కేవలం 3797 మందికి ఇవ్వడం ఏమాత్రం పెద్ద కష్టం కాదు అన్నారు.ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 456 మందికి పైగా విఆర్ఎలు మరణించారు. ఇంకా అనేకమంది విఆర్ఎలు అనారోగ్యాలకు గురవుతున్నాము. పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులను, రెవెన్యూ అధికారులను కలిసి దండం పెట్టి మా సమస్యలు విన్నవించినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన కనిపించలేదని వీ ఆర్ ఏ లు పేర్కొన్నారు.వారసత్వ విఆరిల సేవలు రెవెన్యూ వ్యవస్థకు తోడవుతాయి. పైగా వీరికి ఇవ్వడం వలన 3793 మండి నిరుద్యోగులకు ఉద్యగాలు ఇచ్చినట్లు అవుతుంది. ఈ ధర్నాలో నీల వెంకటేష్, ఆంజనేయులు, జిల్లాపల్లి అంజి, వేముల రామకృష్ణ, అనంతయ్య, రాజేందర్, రాజశేఖర్, అనిల్, మోదీ రామ్ దేవ్, గంగమలు, సతీశ్, రామ్ సాగర్, హరీష్, శ్రీను, మహమూద్, చందు రజినీకాంత్, ఇబ్రాహిం, హనుమనులు, కదీర్, లింగ స్వామి, రవి యాదవ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసాధ్యాలను సుసాధ్యం చేద్దాం బ్రాహ్మణులు వ్యాపార రంగాలలో కూడా రాణించాలి

## డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ నైపుణ్యం కలిగిన మానవ వనరులు కలిగిన చిరునామా అని టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం అన్నారు. సనాతన ఎంటర్ప్రెన్యూర్స్ అసోసియేషన్ సమావేశం కూకట్ పల్లి లోని లోధా క్లబ్ హౌస్ లో జరిగినది. ఈ సమావేశానికి 150 మంది బ్రహ్మణ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. ముఖ్య అతిధులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ జాతీయ అధ్యక్షులు సత్యం శ్రీరంగం, వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఎస్ బి రామ్, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పీసపాటి, బోర్డు అఫ్ ట్రస్టీస్ శ్రీ సివిఆర్ మూర్తి , శ్రీకాంత్ గోటేటి , వ్యవస్థాపకలు శ్రీ అమ్రీత్ ముళ్ళపూడి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సభ్యులను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల స్థాయిలో తెలంగాణాలో సనాతన ఎంటర్ప్రెన్యూర్స్ అసోసియేషన్ విస్తరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేసారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట లలో రాష్టాలలో ఉందని, బ్రాహ్మణులు కూడా వ్యాపార రంగాలలో కూడా రాణించగలరని నిరూపించాలన్నారు. వ్యాపార వేత్తలకు పెట్టుబడులకు బెస్ట్ ప్లేస్ తెలంగాణ రాష్టం అని అన్నారు. రాష్ట భవిష్యతు కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, వ్యాపార వేత్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి

## పీఏసీ ఛైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆలయాల అభివృఎద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పీఏసీ ఛైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం ,శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, షిరిడి సాయి బాబా దేవాలయం ప్రాంగణములో అర్చకులకు ,సిబ్బంది కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వసతి గృఎహం,అన్నదాన ప్రసాద వితరణ భవనాన్ని ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆలయాల అభివృఎద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.అదేవిధంగా ఈ రోజు వసతి గృఎహాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు క్రిష్ణారెడ్డి, యాదయ్య, వెంగల్ రెడ్డి,వెంకట్ రాంరెడ్డి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా ప్రాంగణం, నర్శరీ స్థలాలను కాపాడాలని కోరుతూ

# ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన తెలుగు యువత నాయకులు



జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కబ్జాచేస్తున్న కబ్జాదారుల చెర నుంచి కాపాడాలని మేడ్చల్ నియోజకవర్గం తెలుగు యువత నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు సర్వే నంబర్ 704, 706, 648ల భూములను కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యలయంలో ప్రజావాణిలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు రేపన్ లక్ష్మన్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. క్రీడా ప్రాంగణానికి కేటాయించిన సర్వే నంబర్ 704, 706 భూమిలో కొందరూ కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఈసందర్బంగా ఆయన ఉన్నతాధికారులకు తెలియజేశారు. అంతేకాకుండా సర్వే నంబర్ 648 నర్శరీ స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని విన్నవించారు. కాప్ర మండల రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన కూడా కబ్జాదారులు రాత్రికిరాత్రే తిరిగి కాబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలను కూల్చివేసి కీడా ప్రాంగణ స్థలానికి చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. నర్శరీ భూమి చుట్టు ప్రహరి నిర్మించి అభివృద్ధి చేయాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో కాసోజు ఉదయ్, కిరణ్, మస్తాన్ తదితరులు ఉన్నారు.

## జలమండలి అధికారులపై

# కార్పొరేటర్ ఆగ్రహం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మంచిర్యాల డివిజన్ పరిధిలోని ఆటోనగర్ కాలనీలో తాగనీరు వృఎధాగా పోతుండడంతో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి సోమవారం రాత్ర ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలమండలి అధికారులకు నీటి వృఎధా పై విన్నవించిన పట్టించుకోవ డంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదావు నెల రోజులుగా తాగునీరు రెండు కిలోమీటర్ల మేర వృఎధాగా పాడుతుందని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి పైవులైనుకు మరమ్మతులు చేసి సమస్య పరిష్కరించాలని కోరారు.

# మహా కుంభమేళా స్నానం పరమ పవిత్రం




## ● హిందూ ఆధ్యాత్మిక కేంద్రం ప్రయాగ్ రాజ్ ● మహా కుంభమేళాలో పవిత్ర స్నానం ఆచరించిన చెన్నమనేని స్రవంతి

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఉత్తర్రపదేశ్ లోని మహా కుంభమేళాలో రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి పవిత్ర స్నానం ఆచరించారు. పుణ్యస్నాన అనంతరం ప్రయాగ్ రాజ్ లో ఉన్న ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పితృాదేవతలకు తర్పణాలు సమర్పించారు. ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ ప్రయాగ్ రాజ్ లో హిందూ ధర్మంలో అతి పవిత్రంగా 12 యేళ్ళకోసారి జరిగే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా సమావేశం సామూహిక విశ్వాసం. ఈ సమాజంలో ప్రధానంగా సన్యాసులు, సాధువులు, సాధ్వులు, కల్పవాసులతో పాటు అన్ని వర్గాల యాత్రికులు తరలివచ్చి స్నానాలు ఆచరించడం జరుగుతుందన్నారు. ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ లో, గంగా నది ఒడ్డున మధ్యప్రదేశ్లోని ఉజ్జయినిలో షిప్ర నది ఒడ్డున, గోదావరి ఒడ్డున మహారాష్ట్రలోని నాసిక్లో ఉత్తర్రపదేశ్లోని ప్రయాగ్రాజ్లో, గంగా, యమున, పౌరాణిక అదృశ్య సరస్వతి సంగమం వద్ద మహా కుంభమేళాలో పవిత్ర స్నానం ఆచరించడం అదృష్టంగా భావించాలన్నారు. సూర్యుడు, చంద్రుడు, బృహస్పతి యొక్క విభిన్న జ్యోతిషశాస్త్ర స్థానాల ఆధారంగా ఉంటాయి. హిందూ మతంలో అత్యంత పవిత్రమైన సమయంగా పరిగణించబడుతున్నందున కుంభమేళా అనేది ఖగోళ శాస్త్రం, జ్యోతిషశాస్త్రం, ఆధ్యాత్మికత, ఆచార సంప్రదాయాలు సామాజిక-సాంస్కృతిక వైభవానికి ప్రతీక అన్నారు. ప్రతి ఒక్కరి జీవన జ్ఞానోదయంలో అత్యంత గొప్పదిగా ప్రసిద్ధి చెందిందన్నారు. కుంభమేళాకు యాత్రికులు అన్ని మతాల నుండి వస్తారు, వారు 'సాధన' ఆచరిస్తూ కఠినమైన ఆధ్యాత్మిక క్రమశిక్షణను అనుసరించే సాధువులు (సాధువులు) నాగ సాధువుల నుండి, కుంభమేళా సమయంలో మాత్రమే తమ ఏకాంతాన్ని విడిచిపెట్టి నాగరికతను సందర్శించడానికి వచ్చే సన్యాసుల వరకు, ఆధ్యాత్మికతను కోరుకునేవారు హిందూ మతాన్ని ఆచరించే సామాన్య ప్రజల వరకు వారి జీవితం సార్థకతమవుతుందన్నారు.

## లాంగ్వేజ్ ఎఫిషియెంట్ ఎక్సలెన్సీ అవార్డ్సుకు - 2025 ఎంపికైన భాషా ప్రొఫెసర్లు





హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21న ఉదయం 11 గంటలకు అబిడ్స్, మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లోని సెమినార్ హాల్లో ప్రపంచ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ వెల్లడించారు. ఈ సందర్భంగా హెచ్ ఓ డి డిపార్ట్మెంట్ ఆఫ్ హిందీ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ హిందీ ప్రొఫెసర్ డాక్టర్ ప్రొఫెసర్ రేఖా రాణి, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం సీనియర్ ప్రొఫెసర్ కమలాకర్ శర్మ, సెంట్రల్ హైదరాబాద్ యూనివర్సిటీ సంస్కృత విభాగం అధినేత ప్రొఫెసర్ అంబా కులకర్ణి, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ హెచ్ఓడి ప్రొఫెసర్ అబుల్ కలాం, లకు లాంగ్వేజ్ ప్రొఫెన్సీ ఎక్సెన్సీ అవార్డు 2025 ఎంపిక చేసినట్టు ఆయన పత్రిక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా తెలంగాణ అయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చైర్మన్ కె కృష్ణారావు, హెచ్ ఓ డిమానిటీస్ అండ్ సైన్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనురాధ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభు జి బోనకప్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే చర్యలు తప్పవు : మూసాపేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు

### ● సర్కిల్ పరిధిలోని 5 భవనాలు సీజ్ ● నిర్మాణ దారులపై కేసు నమోదు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, మూసాపేట్ సర్కిల్ పరిధిలో జిహెచ్ఎంసి అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో గతంలో యదేచ్చగా అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగులుగా వెలిశాయి. దీంతో స్థానిక ప్రజలు పలు అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో మూసాపేట్ సర్కిల్ అధికారులు దిద్దుపాటి చర్యలకు దిగుతున్నారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 5 బిల్డింగులను మూసాపేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు సోమవారం సీజ్ చేశారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలోని ఫతేనగర్ లో రెండు అక్రమ నిర్మాణాలను , భరత్ నగర్ లో మరో రెండు అక్రమ నిర్మాణాలను, ఖైత్ల పూర్ లో మరో అక్రమ నిర్మాణంతో మొత్తం ఐదు అక్రమం భవనాలను సీజ్ చేసి నిర్మాణదారులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తే చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. భవన నిర్మాణదారులు తీసుకున్న అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే చర్యలు తప్పవని సూచించారు. అక్రమ నిర్మాణదారులకు ముందస్తు నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో భవనాలను సీజ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలో పలుచోట్ల నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు.

## గంజాయిని అమ్ముతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ నార్త్ జోన్ టీమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టాస్క్‌ఫోర్స్, నార్త్ జోన్ టీమ్ పోలీసులు మార్కెట్ పోలీసులతోకల్సి సికింద్రాబాద్‌లోని ఆల్ఫా హోటల్ ప్రాంతంలో అఖిల్‌కుమార్ (23),మందుగుల రాకేష్ (24)లు గంజాయిని అక్రమంగా అమ్ముతూ తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నార్కోటిక్ నిందితులను వలపన్ని పట్టుకుని,ఇద్దరిని అదుపులోకి తీసుకుని,వారివద్దనుంచి ఆరు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వీరితోపాటు మరో ఇద్దరు కస్టమర్లనుకూడ అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. విచారణ నిమిత్తం వీరిని మార్కెట్ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఏఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ కె. సైదులు,ఎస్.ఐ.లు శ్రీనివాసులు దాసు, పి.జ్ఞానదీప్,సి.రాఘవేంద్రరెడ్డి,,మార్కెట్ పి.ఎస్.ఇన్‌స్పెక్టర్ పి. రాఘవేందర్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







## వనజీవి రామయ్యతో కలిసి మొక్కలు నాటిన వృక్షజీవి డాక్టర్ మార్కండేయులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టి కర్త హరిత ప్రేమికుడు జోగినల్లి సంతోష్‌కుమార్ పిలుపుమేరకు వృక్షజీవి డాక్టర్ మార్కండేయులు స్పందిస్తు పద్మ శ్రీ వనజీవి రామయ్యతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు చొప్పున నాటి కేసీఆర్ జన్మదినోత్సం బహుమతిగా ఇవ్వాలని ఈ సందర్భంగా వృక్షజీవి మార్కండేయులు తెలిపారు. కార్యక్రమంలో వనజీవి రామయ్య దంపతులతో పాటు డాక్టర్ మనోజ్, డాక్టర్ ప్రదీప్, భాస్కర్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశవు మొదటి సిలిండర్ షేప్ ఎలివేటర్ రికార్డో ఎలివేటర్లు జన్నత్ జుబేర్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; భారతదేశవు మొదటి సిలిండర్ షేప్ హైడ్రాలిక్ ఎలివేటర్ ఇటలీకి చెందిన జిఎంబి మరియు మోరిస్ అని పిలువబడే టాప్ రెండు హైడ్రాలిక్ ఎలివేటర్ కంపెనీలచే ఆధారితమైనది. బస్వరాజు, ఎండి - మాస్ కిట్ నెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, చిరాగ్ (సీఈవో వీటిఆర్ఏఎన్ఎస్ ఎలివేటర్స్ ఇండియా ఎలివేటర్ స్పేర్ పార్ట్స్ యొక్క అతిపెద్ద ఎగుమతిదారు) ఈశ్వర్ హేమ్నాని( ఎండి ఏ శాసనమటిక్స్ ) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రదాత బంగారు తెలంగాణ నిర్మాత, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా సోమవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజులు వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజులు కేసీఆర్ ను సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సోపతి సప్తతి



ః సప్తతి (70)యేళ్ళ జీవితంలో 30-40యేళ్ళ స్నేహం(సోపతి)..అదీ కలసి సాహితీప్రయాణం! ముగ్గురు మిత్రుల సప్తతి వేడుకలో మెరిసన ఈ ముగ్గురు కవులు -డా.నందిని సిధారెడ్డి, డా.నాళేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు.రవీంద్రభారతిలో ఈ కవులు సప్తతి వేడుక సాహితీసభగా తెలంగాణ రచయితల సంఘం నిరాడంబరంగా నిర్వహించింది. బంధు మిత్రులతో, సాహితీకారులతో, పౌరసన్మానాలతో ఈ వేడుకను మరింతగా జరుపుకోవాలని పలువురు సాహితీప్రియులు సూచించడం గమనార్హం!! ఈ కవులు మిత్రులను స్నేహానికి గుర్తుగా పలువురు కవులను,రచయితలను,సాహితీకారులను సత్కరించుకుంటే బావుంటుందని సూచిస్తున్నారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్.

# ఆర్ వి టూర్స్ అండ్ ట్రావెల్స్ లక్కీ డిప్ విజేతలకు కూపన్లు అందజేసిన.ఆర్వీ రమణ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్ : దేశంలోనే ట్రావెల్ సంస్థల్లో ఒక్కటిగా పేరుగాంచిన ఆర్ వి టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గత కొద్దీ రోజులుగా, హైదరాబాద్, బెంగుళూరు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ప్రొద్దుటూరు, నిజమాబాద్, ఖమ్మం, వరంగల్, కర్నూల్, సిద్దిపేట, కరీంనగర్ లో నిర్వహించిన ట్రావెల్ ఎక్స్పో 2025 కు అనూహ్య స్పందన లభించింది. వేలాదిమంది యాత్రికులు ఈ ఎక్స్పో ద్వారా తమకు నచ్చిన టూర్ ప్యాకేజీలను బుక్ చేసుకుని భారీ డిస్కౌంట్లను పొందడమే కాకుండా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డిప్ లో పదిమంది విజేతలుగా గెలుపొంది ఉచిత టూర్లను బహుమతులుగా దక్కించుకున్నారు. సోమవారం కూకట్ పల్లి లో గల హెడ్ ఆఫీసులో సంస్థ చైర్మన్ ఆర్.వి రమణ కష్టమర్ల సమక్షంలో నిర్వహించిన లక్కీ డిప్ లైవ్ కార్యక్రమంలో విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతి యూరప్ టూర్ ను - పి.లత (కూపన్-నెంబర్ - 0680 ), రెండవ బహుమతి : దుబాయ్ టూర్ ను - కుర్రే,నారాయణ (కూపన్-నెంబర్ - 1630 ), మూడవ బహుమతి, శ్రీలంక టూర్ ను- పి.మాధవి (కూపన్-నెంబర్ - 3588)నాల్గవ బహుమతి, బ్యాంకాక్ టూర్ ను- ఆళ్ళ. శివకుమారి (కూపన్-నెంబర్ - 1141 ), ఐదవ బహుమతి, శ్రీనగర్ టూర్ ను - ఎన్.స్వరూప (కూపన్-నెంబర్ - 3326),ఆరవ బహుమతి, చార్ ధామ్ టూర్ ను - దోమ .గాయత్రి (కూపన్-నెంబర్ - 2682)ఏడవ .బహుమతి, తమిళనాడు టూర్ ను కాంతల .మాధవి (కూపన్-నెంబర్ - 3366 ) , ఎనిమిదవ బహుమతి, కర్ణాటక టూర్ ను - చీడల్ల .నరసింహ రావు (కూపన్-నెంబర్ - 2165 )తొమ్మిదవ బహుమతి, ఒడిస్సా టూర్ ను- పారిపల్లి.శ్వేత (కూపన్-నెంబర్ - 4870) దక్కించుకోగా ,పదవ బహుమతి, కాశీ -అయోధ్య టూర్ ను -సబ్బెళ్ల .సోమిరెడ్డి (కూపన్-నెంబర్ - 2266 )దక్కించుకున్నారు. ఈ సందర్భంగా విజేతలు మాట్లాడుతూ ఆర్.వి సంస్థ ద్వారా చక్కటి సౌకర్యాలను సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే కాకుండా భారీ డిస్కౌంట్లతో పాటు ఇటువంటి టూర్లను ఫ్రీగా అందిచండం చాలా హర్షించదగ్గ విషయమని ఆనందాన్ని వ్యక్తం చేసారు.అలాగే సంస్థ చైర్మన్ ఆర్.వి రమణ మాట్లాడుతూ ఎంతో ఆధ్యాత్మికత గల భారత దేశంలో గల పుణ్య ప్రదేశాలను చూసే భాగ్యాన్ని ప్రజలకు కలిగించాలన్న సదుద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే దేశం నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరికి తమ సేవలు అందేవిధంగా తమ సంస్థలను విస్తరింపజేస్తున్నామని అన్నారు. తమ సేవలను ఆదరిస్తూ ఆనందిస్తూ తమను ప్రోత్సహిస్తున్న తమ కష్టమర్లు శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృాఎతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ ఆర్.వి రమణ తో పాటు పలువురు ప్రముఖులు ,కష్టమర్లు కార్యలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ 87, 90,95,103,191,223, అలాగే బాచుపల్లి సర్వే 186, 292 లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని సోమవారం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో జరుగుతున్న ప్రభుత్వ భూమి కబ్జాల గురించి అనేక సార్లు పిర్యాదు చేయడం జరిగింది. కానీ ఎవరు ఆ సమస్యలపై స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తుంటే సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే అటి కబ్జాలను ఆపాలని లేదంటే అదే సర్వే నెంబర్లోని ప్రభుత్వ భూమిని పేద ప్రజలు ఆక్రమిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వాసు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ నుంచి ట్రాఫిక్ సేఫ్టీ అవేర్నెస్ ర్యాలీ - శ్రీలత డోంగ్రే





హైదరాబాద్ న్యూ సిటీ బ్యూరో; శ్రీలత డోంగ్రే-రీజినల్ హెడ్ అకడమిక్స్ ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ సోమవారం హైదరాబాద్లోని ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్, గండిమైసమ్మ క్యాంపస్ నుండి ట్రాఫిక్ సేఫ్టీ అవేర్నెస్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ ద్వారా ట్రాఫిక్ సేఫ్టీ అవేర్నెస్ ర్యాలీ గండిమైసమ్మ స్కూల్ క్యాంపస్ నుండి30కిమీ లాంగ్ ట్రాఫిక్ సేఫ్టీ అవేర్నెస్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ సమాజ సంక్షేమం పట్ల ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క అంకితభావాన్ని చాటి చెబుతుంది.

# ఉస్మానియా ఆసుపత్రిలో ఆధార్ కార్డు లేకున్నా రోగులకు మెరుగైన వైద్య సేవలు

## డా. రాకేష్ సహాయ్





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రికి వైద్యంకోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ఆధార్ కార్డు లేకున్న రోగులకు తగిన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ అన్నారు. వైద్య చికిత్సకోసం తమ ఆసుపత్రికి విచ్చేసే రోగులకు ఆధార్ కార్డు ఏమాత్రం తప్పనిసరికాదని,ప్రతి నిత్యం సుదూర ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో గాయాలపాలైన క్షతగాత్రులను, ఫుట్పాత్లపై అనారోగ్యంతో స్పృహ కోల్పోయిన గుర్తి తెలియని వ్యక్తులను పోలీసులు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి వస్తుంటారని,ఆలాంటి రోగులకుకూడ ఆధార్ కార్డు లేకపోయినా వారికి తమ వైద్య సిబ్బంది తగిన వైద్య సేవలు అందిస్తున్నారని ఆయన చెప్పారు. ఓ దిన పత్రికలో వచ్చిన "ఆధార్ లేదంది- ఆసుపత్రి పొమ్మంది" అనే శీర్షిక ప్రచురితం కావడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ ఈ వార్తను తీవ్రంగా ఖండించారు. ఈ వార్త శీర్షిక కథనంమీద ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేస్ సహాయ్ ప్రత్యేకంగా ఆర్.ఎం.ఓ. కార్యాలయంలో సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ డా, ఎం. జయకృష్ణ, ఆర్.ఎం.ఓ.లు డా. సిద్దిఖీ, డా.మహ్మద్ రఫీ, డా. జాఫర్ హష్మీ,డా. మునావర్,డా. రేష్మాలతోకల్సి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు. ఉస్మానియా ఆసుపత్రికి ప్రతి రోజు మూడు వేల మందివరకు అవుట్ పేషంట్లకు వైద్య చికిత్సలు అందజేస్తున్నామని,ఓ.పి. రిజిస్ట్రేషన్కోసం ఆధార్ కార్డుకు సంబంధించిన వివరాలు నమోదు చేయడంవల్ల భవిష్యత్లో అందించే వైద్య సేవలు,మందుల పంపిణీతోపాటు ఇతర మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రోగులకే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేవలం ఆధార్ కార్డు లేని కారణంగా ఓ మహిళా రోగిని ఆసుపత్రిలో చేర్చుకోకుండానే పంపించినట్లు ఓ దిన పత్రికలో వచ్చిన వార్త కథనాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు డా. రాకేష్ సహాయ్ తెలిపారు. ఈ నెల 8వ తేదిన అర్ధరాత్రి ఒంటి గంటలకు నాగర్కర్నూల్ జిల్లా యడ్లపల్లి గ్రామానికి చెందిన ప్రమీల వైద్య చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి వచ్చిందని,ఆమెవద్ద ఆధార్ కార్డు లేకపోయినప్పటికి, తమ ఆసుపత్రి వైద్య సిబ్బంది ఏమ్మెల్సీచేసి, క్యాజువాల్టీలో పరీక్షించి,తగిన వైద్య సేవలు అందించి,ఆమెకు తిరిగి రివ్యూకోసం మరొక సారి ఆసుపత్రికి రావాలని డాక్టర్లు సూచించి పంపించడం జరిగిందన్నారు. ఆమె వైద్య చికిత్స నిమిత్తం రివ్యూకి రాకుండ ఆసుపత్రి బయటే ఉండడంవల్ల ఆమె ఆరోగ్యం క్షిణించిందని, ఆదివారం ఉదయం అఫ్జల్గంజ్ పోలీసులు ఆమెను ఆసుపత్రికి తీసుకుని రావడంతో ఇన్ పేషంట్గా చేర్చుకుని ఆమెకు తగిన వైద్య సేవలు అందించడం జరిగిందని, ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందన్నారు. తమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రమీల కుమార్తె అయిన అనూష (7)ను చైల్డ్ హోమ్కు తరలించడం జరిగిందన్నారు. ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న ప్రమీలను నాంపల్లి క్రిమినల్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా న్యాయాధికార సేవా సంస్థ కార్యదర్శి ( జస్టీస్ అబ్దుల్ జావిద్ పాష ,ప్రత్యేకంగా ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. డా. సిద్దిఖీతోకల్సి ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రిలో ప్రమీలకు ఇక్కడి డాక్టర్లు అందిస్తున్న వైద్య సేవల గురించి నేరుగా ప్రమీలను అడిగితెలుసుకున్నారు. అందుకు ప్రమీలకూడ ఉస్మానియా ఆసుపత్రి వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపట్ల సంతృప్తిని వ్యక్తంచేశారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల ఏర్పాటు

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



దుండిగల్ మేజర్ న్యూస్ : డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని సికింద్రాబాద్ వరకు ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు (230డి)ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసించే నిరుపేదలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని అన్నారు. ఇప్పటికే డిపోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు గతంలోనే బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. తాజాగా నేడు దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం వద్ద నుంచి సికింద్రాబాద్ కు బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృాఎష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవం మల్లన్న జాతర మహోత్సవం



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో సోమవారం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఆ మల్లన్న ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భౌరంపేట్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, దర్శన్ రెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మన్నె శేఖర్, చింత మల్లేశ్, విరేశం గౌడ్, సత్తిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గీతంలో డిజిటల్ హ్యూమానిటీస్‌పై అధ్యాపక వికాస కార్యక్రమం

## పాల్గొంటున్న గీతం మూడు ప్రాంగణాల అధ్యాపకులు ,ఆకట్టుకుంటున్న నిపుణుల ప్రసంగాలు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లో డిజిటల్ హ్యూమానిటీస్‌పై నాలుగు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఆంగ్లం, ఇతర భాషల విభాగం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, పాల్గొనేవారిని డిజిటల్ హ్యూమానిటీస్ యొక్క శక్తివంతమైన రంగానికి పరిచయం చేయడం, విద్యావేత్తలు, పరిశోధకుల మధ్య బలమైన బోధనా పద్ధతి, సంభాషణను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన డిజిటల్ హ్యూమానిటీస్ లో సమకాలీన ధోరణులను అన్వేషించడానికి, వారి బోధన, పరిశోధన పద్ధతులను మెరుగుపరచడానికి అవసరమైన సాధనాలు, పద్ధతులతో వారిని సన్నద్ధం చేయడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతోంది. వేగంగా అభివృఎద్ధి చెందుతున్న ఈ విభాగంలో పలు అంతర్దృ ఎష్టులు, నైపుణ్యాన్ని పంచుకునేలా విభిన్న వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని, గీతం అధ్యాపకులకు మార్గదర్శనం చేస్తున్నారు.ప్రారంభ కార్యక్రమంలో పూణేలోని ఫ్లేమ్ విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ మాయా కీలక ప్రసంగం చేశారు.

భారతదేశంలో కొత్త చరిత్రను గుర్తించడం: డిజిటల్ ఆర్కైవ్స్, పబ్లిక్ హిస్టరీపై లోతైన అవగాహనను కల్పించడమే గాక, భారతదేశంలో డిజిటల్ హ్యూమానిటీస్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.నిశాంత్ షాను ఉటంకిస్తూ, దేశం లో డిజిటల్ ఆధునికత విస్తృఎతంగా వైవిధ్య భరితంగా, అసమానంగా వస్తున్న నేపథ్యంలో జీవన పరిస్థితులు, శ్రమ, భాష ఎలా వేగంగా మారుతున్నాయో ప్రశ్నించడానికి, వాటి మ్యాప్ చేయడానికి డిజిటల్ హ్యూమానిటీస్ ను ఒక అవకాశంగా చూడాలి అని ఆమె పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలను చర్చించడంలో, దాని చుట్టూ ఉన్న చర్చను తిరిగి మానవీకరించడంలో డిజిటల్ హ్యూమానిటీస్ ద్వంద్వ పనితీరును ప్రొఫెసర్ మాయ వివరించారు. మానవీయ శాస్త్రాలు, డిజిటల్, డేటా యొక్క భావనలు, ఈ రంగంలో డిజిటల్ ఆర్కైవ్ ల కీలక పాత్రను చర్చించారు. డిజిటల్ సాధనాల లభ్యతను నొక్కి చెబుతూ, అవి డిజిటల్ ఆర్కైవ్ ల సృఎష్టిని ఎలా సులభతరం చేస్తాయో,పరిశోధకులు, విద్యావేత్తల ను ఎలా శక్తివంతం చేస్తామో డాక్టర్ మాయ వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంగ్ల విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ డాక్టర్ డీ.ఆర్.పీ. చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సదస్యులను స్వాగతించి, అతిథికి మొక్కను బహుకరించారు. గీతం మూడు ప్రాంగణాల నుంచి వచ్చిన అధ్యాపకులంతా ఈ అధ్యాపక వికాస కార్యక్రమం లో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఆంగ్లం,ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఈ కార్యక్రమ భావన, లక్ష్యాలను వివరించారు. మరో మూడు రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలోని ఆసియా ఆర్ట్ ఆర్కైవ్ నుంచి డాక్టర్ నూపూర్ దేశాయ్ డిజిటల్, ఆర్కైవింగ్‌పై, గీతం అధ్యాపకులు డాక్టర్ సయంతన్, డాక్టర్ జోంధలే రాహుల్ హిరామాన్ లు క్రిటికల్ డిజిటల్ హ్యూమానిటీస్‌పై, ఐఐటీ ఇండోర్ ప్రొఫెసర్ నిర్మలా మీనన్ బోధన,పద్ధతి గురించి చర్చించనున్నారు.

# కుట్ర పూరితం రేవంత్ రెడ్డి చేసిన ఎస్సి వర్గీకరణ : వడ్లమూరి

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : కుట్ర పూరితంగ ఎస్సీ వర్గీకరణ చసిన రేవంత్ రెడ్డి,బీజేపీ పార్టీ ల వైఖరి కి నిరసశన గా మనువాద పార్టీ లఅభ్యర్థులను ఎన్నిల్సల్లో ఓడించాలని మాలమహానాడు జాతీయ కమిటీ గౌరవ అధ్యక్షులు సుప్రీం కోర్ట్ న్యాయవాది, వడ్లమూరి కృఎష్ణ స్వరూప్ పిలువు ఇచ్చారు సోమవారం ఏర్పాటు చేసిన నీదియా సమావేశములో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో పోటీచేస ఏ పార్టీ అయినా, కాంగ్రెస్. బీజేపీ పార్టీ లకు వ్యతిరేకంగా మాలమహానాడు. తెలంగాణ నేతకాని, మహర్ కుల సంఘాలు,ఆల్ ఇండియా, ఎస్సీ. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్, దళిత బహుజన పార్టీ, రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా . వంచిత్ బహుజన్ అఘాడి పార్టీ ల ఎస్సీ.ఎస్టీ. బీసీ. మైనార్టీ విద్యార్థి సంఘాల సమాఖ్య సంస్థ ల ఉమ్మడి అభ్యర్థి గా గవ్వల శ్రీకాంత్ ను మెదక్. కరీంనగర్. నిజామాబాద్. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ల పట్టభద్రుల నియోజకవర్గం నుండి గవ్వల శ్రీకాంత్ ను ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి జి. లక్ష్మి లను పోటీ లో నిలబెట్టడం జరిగిందనారు. ఈ ఎన్నికల్లో కార్పొరేట్ విద్యా వ్యాపార సంస్థ లకు చెందిన వ్యాపారులకు టికెట్ లు ఇచ్చి ఎన్నికలను రాజకీయ వ్యాపారం గా మర్చివేశారని ఆరోపణలు చేసారు. రాజ్యాంగం కల్పించిన అవకాశాలు ను ధ్వంసం చేస్తున్న మనువాద కాషాయం పార్టీ లు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ పార్టీ ల ను ఈ ఎన్నికల్లో వ్యతిరేకించకపోతే పట్టభద్రులకు. టీచర్స్ సమాజానికి బౌషత్ ఉండదన్నారు.స్వేచ్ఛ. సమానత్వం. సామాజిక న్యాయం సాధన కోసం. రాజ్యాంగం హక్కుల సాధన కోసం సామాజిక. రాజకీయ పోరాటం చేస్తున్న దళిత బహుజన పార్టీ ్గా అభ్యర్థులకు



ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించవలిసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ మీడియ సమావేశం లో గ్రాడ్యుయేట్ అభ్యర్థి గవ్వల శ్రీకాంత్. రాష్ట్ర అధ్యక్షులు సూకూరి అశోక్. నాయకులు మహేష్. తిరుపతి. దరిపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి డివిజన్‌లో సమస్యలను పరిష్కరించాలి : కార్పొరేటర్ శ్రవణ్

## జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్, జోనల్ కార్యాలయాలలో కార్పొరేటర్ శ్రవణ్ ఫిర్యాదు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ కోరారు. సోమవారం ఆయన జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్, జోనల్ కార్యాలయాలలో అధికారులను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.వాజ్ పేయ్ నగర్ లోని వాజపేయ్ విగ్రహం వద్ద సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.

అదే విధంగా టౌన్ ప్లానింగ్ లో బిల్డింగ్ పెర్మిషన్స్ ఇవ్వడానికి అధికారులు ఇబ్బంది పెడుతున్నారని, పాత ఇళ్లు కూల గోడితే గాని ఇళ్ల పెర్మిషన్స్ ఎందుకు ఇవ్వరని, పర్మిషన్ వచ్చిన తర్వాత కూల గోడతామని అండర్ టేకింగ్ తీసుకొని ఇవ్వాలని కోరారు.

అదే విధంగా ప్రభుత్వ స్థలాలకు జియో టాగింగ్ చేయాలని, సఫిల్ గూడ 'పాండ్' పనులకు నిధులు మంజూరు చేయాలని,



ఓల్డ్ మల్కాజిగిరి లో బస్తీ దావఖానా కట్టా లని అధికారులను కోరారు. ఈ కార్యక్ర మంలో రవి, నందు యాదవ్, శ్రీశైలం, బాలనర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఉల్ఫత్‌నగర్‌లో ఘనంగా... కేసీఆర్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసీఆర్) జన్మదిన వేడుకలను సోమ వారం బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ మల్కా జిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు హబీబుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ఉల్ఫత్ నగర్ మజీదు అరబిక్ స్కూల్ వద్ద కేక్ కట్ చేసి స్థానికులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ నాయకులు ఒకరినొకరు కేక్ తినిపించుకుని 'జై తెలంగాణ...జై కేసీఆర్' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హబీబుద్దీన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మౌలాలి డివిజ న్ మాజీ అధ్యక్షుడు మోనార్ భాగ్యానంద్ రావు, మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు జోగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్, బుద్ది నర్సింగ్ రావు, నవాబ్,షమీ, జైనుద్దీన్, అలీముద్దీన్, అజీముద్దీన్, షౌకత్ తదితరులు పాల్గొన్నారు



144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ప్రయోగరాజ్ మహా పుష్కరాల్లో కుటుంబ సభ్యులతో పుణ్యస్నానాలు చేసిన యూసఫ్ గూడ బీజేపీ సీనియర్ నాయకులు డి.లక్ష్మణ్ రెడ్డి. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదార్లు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సెల్ అడ్వైజర్ షబ్బీర్ అలీ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు సినీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ అధ్యక్షులు టైగర్ రాజు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# నైజీరియన్ దేశస్తుడిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః బట్టల వ్యాపారం పేరుతో నైజీరియన్‌కు చెందిన ఇకేచుక్వు సిల్వెస్టర్ మబాహ్ (40), ఏకంగా భారతదేశంలోనే అక్రమంగా తిష్టవేసి,పరిచయాలు ఏర్పాటు చేసుకుని రహస్యంగా మొదట ముంబాయి డ్రగ్స్ అమ్ముతూ పోలీసులు పట్టుకుని జైలుకు తరలించారు. అనంతరం ముంబాయినుంచి తన మకాంను మార్చివేసి,,నగరంలోకూడ తెలిసిన వారికి అధిక ధరకు డ్రగ్స్‌ను అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో అతన్ని పట్టుకుని, అనంతరం విచారణ నిమిత్తం హుమాయన్‌నగర్ పోలీసులకు అప్పగించినట్లు హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు. నగర టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ జి.ఎస్. డానియల్,ఎస్.ఐ. సి.వెంకటరాములు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రదానం

- విద్యార్థుల్లోని టాలెంట్‌ని వెలికితీసేందుకు కృషిచేస్తున్న సుచిర్‌ఇండియా ఫౌండేషన్ అధినేత... లయన్ కిరణ్
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు సినీనటుడు రావు రమేష్ చేతుల మీదుగా టేబుల్ బుక్ లాంచ్ చేశారు.
- విద్య పట్ల ఆరోగ్యం పట్ల మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రధాన బాధ్యతని ప్రాధాన్యతను తీసుకున్నారు..మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ప్రముఖ సామాజిక సేవాసంస్థ సుచిరిండియా ఫౌండేషన్ 32వ సర్ సివి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించింది. 1000 పాఠశాలల నుండి 100000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్తంగా మరియు తెలుగు రాష్ట్రాల పరిధిలో నిర్వహించచన 32వ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో కొంత మందికి గోల్డ్ మెడల్స్, మరి కొంతమంది కి నేషనల్ ర్యాంక్స్, రాష్ట్రా స్థాయి మెడల్స్ మరియు జిల్లా స్థాయి ర్యాంక్స్ వచ్చాయని. ఈ యువ టాలెంట్ విద్యార్థులకు పబ్లిక్ గార్డెన్స్, లలిత కళా తోరణం లో అవార్డులు ప్రదానం చేశారు. విద్యార్థులు ఈ పురస్కారాన్ని సాధించిన ఈ యువ ప్రతిభ వెనుక ఉన్న ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సినీనటుడు రావు రమేష్ మరియు సూచిరిండియా ఫౌండేషన్ నిర్వహకులు లయన్ కిరణ్ చేతుల మీదుగా విద్యార్థులు కు బహుమతులు ప్రధానం చేశారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయం చేసే గొప్ప ఈ గుణ్ణం అందరకీ ఉండాలి అన్ని అన్నారు.

రావు రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది నా యంగ్ ఉండడం దానికంటే ఏది గొప్పది కాదు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ...గత 32 సంవత్సరాలుగా ఈ మహాకార్యానికి లయన్ కిరణ్ గారు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ఈ తెలుగు రాష్ట్రం అన్ని కలలకి అన్ని సంస్కృతులకు అన్ని సంప్రదాయాలకి ఈ ప్రపంచంలోనే అత్యున్నత స్థానంలో ఉంది. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించినటువంటి ఈ యొక్క విద్యార్థిని విద్యార్థులకు మంచి చేయాలి అనే ఉదేశ్యం తో ఈ కార్యక్రమం చేయడం. విద్య పట్ల ఆరోగ్యం పట్ల మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రధాన బాధ్యతని ప్రాధాన్యతను తీసుకున్నారు. ఈరోజు ముఖ్యమంత్రి సిల్క్ ఇండియా యూనివర్సిటీ గానీ పెద్ద ఎత్తున స్థాపించి ప్రపంచంలో మన పిల్లలకి తప్పతప్పకుండా మంచి భవిష్యత్ అందించాలి అని కృషి చేస్తున్నారు.

# భౌతిక శాస్త్రంలో భవిష్యత్తు దాగి ఉంది ...

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్టాన్లీ మహిళ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం నందు వర్క్ షాప్ ను సోమవారం నిర్వహించారు. అబిడ్స్, చాపల్ రోడ్డులోని కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి భౌతిక శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ జి పద్మశ్రీ కన్వీనర్ గా వ్యవహరించారు. ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ సిహెచ్ గోపాల్ రెడ్డి గ(రిటైర్డ్ వైస్ ఛాన్సర్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ), ప్రధాన శిక్షకులుగా వివివి సత్యనారాయణ (ఇంటర్ యూనివర్సిటీ ఎక్సలరేటర్ సెంటర్, ఐ యు ఎ సి న్యూఢిల్లీ) మరియు కళాశాల రీసెర్చ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ సి విష్ణువర్ధన్ రెడ్డి , డీన్ (అకాడమిక్స్) ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు , ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక , డైరెక్టర్ మరియు మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డిలు పాల్గొన్నారు. కార్యశాల (వర్క్ షాప్) కన్వీనర్ డాక్టర్ జి పద్మశ్రీ ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ ... తరగతి గదిలో బోధించిన అంశాలు తిరిగి సాంకేతిక అభివృద్ధి సాధించడానికి దోహదం చేసే విధంగా ఉండాలని ఈ వర్క్ షాప్ ఉద్దేశించబడిందన్నారు. భౌతిక శాస్త్రం అంటే సర్క్యూట్స్, సిగ్నల్స్, డయోడ్స్, ట్రాన్సిస్టర్ ల గురించి తెలుసుకోవడంతో పాటు, వినియోగాలను కూడా అర్థం చేసుకోవడానికి ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ సిహెచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ... భౌతిక శాస్త్రం మన చుట్టూ ఉన్న ప్రకృతి నియమాలను అర్థం చేసుకోవడంలో మాత్రమే కాకుండా, ఆధునిక జీవితాన్ని సులభతరం చేస్తోందన్నారు.కార్లు, బైక్లు, లిఫ్టు వంటి యంత్రాలు యాంత్రిక శాస్త్ర సూత్రాలపై ఆధారపడి పనిచేస్తాయన్నారు. భౌతిక శాస్త్రం మన జీవితాన్ని సులభతరం చేయడమే కాకుండా ఆధునిక టెక్నాలజీ అభివృద్ధికి ప్రాథమిక అంశంగా ఉంటుందన్నారు. ఇది మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడంలో కూడా సహాయపడుతోందని తెలియజేశారు.

ప్రధాన శిక్షకులుగా హాజరైన వివి వి సత్యనారాయణ మాట్లాడుతూ ... పాఠశాలలో మరియు కళాశాలల్లో సైన్స్ సబ్జెక్టుని కేవలము పరీక్షల కోసమే



నేర్చుకోవడం మరియు నేర్పించడం వలన అనుభవ పూర్వంగా సైన్స్ విషయాలు విద్యార్థులకు అర్థం కావడం లేదని చెప్పారు. ప్రయోగాలు చేయడం వల్ల మాత్రమే సులభంగా విషయాలు అర్థమవుతాయని తెలియజేశారు. చదవడం కంటే కూడా చూడడము మరియు ప్రయోగాలు చేయడం వలన విషయాలు బాగా గుర్తు ఉంటాయని చెప్పారు. వర్క్ షాప్ నిర్వహణలో భాగంగా ఆయన పిఎన్ జంక్షన్ డయోడ్, ట్రాన్సిస్టర్ వినియోగం, ఎల్ఈడి ఉపయోగాలు, ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ ఇండక్షన్ పరిశీలన మొదలగు అంశాలకు సంబంధించి పరికరాల ద్వారా విద్యార్థులకు ప్రయోగపూర్వకంగా వివరించారు. వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందన పత్రాలను అతిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు రెస్పాండెంట్ కే కృష్ణారావు , మేనేజ్మెంట్ సభ్యులు అర్ ప్రదీప్ రెడ్డి , వివిధ విభాగాధిపతులు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ , వర్క్ షాప్ కో కన్వీనర్స్ జేపీ ప్రమోద్ , డాక్టర్ పి అనూష, శ్రావణి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత్ గౌరవ్ ట్రైన్‌లో చార్ధామ్ యాత్ర – ఈ టూర్ మే 8, 2025న ప్రారంభం, బుకింగ్స్ ఓపెన్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: చార్ధామ్ యాత్రకు వెళ్లాలనుకునే వారి కోసం మొదటి 'భారత్ గౌరవ్ ట్రైన్' అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఉత్తరాఖండ్ ప్రభుత్వ యూనిట్ గఢ్వాల్ మండల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (జీఎంవీఎన్) మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ మిశ్రా తెలిపారు. ఈ విషయాలను ప్రజా సంబంధాల అధికారి వీరేందర్ సింగ్ రాణా, ఇండియన్ రైల్వేస్తో కలిసి ప్రముఖ పర్యాటక రైలు సేవా సంస్థ టూర్ టైమ్స్ రీజనల్ మేనేజర్ రమేశ్ అయ్యంగార్ తో కలిసి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక పర్యాటక రైలు హరిద్వార్, యమునోత్రి, గంగోత్రి, కేదారనాథ్, బద్రీనాథ్ ప్రాంతాలను కవర్ చేస్తుందన్నారు. 16 రోజుల పూర్తి స్థాయి ప్యాకేజీ టూర్ మే 8, 2025న ప్రారంభం కానుందన్నారు. ప్రస్తుతం బుకింగ్లు తెరుచున్నాయని తెలిపారు.

1ఏసీ, 2ఏసీ, 3ఏసీ, స్లీపర్ కోచ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గమ్యస్థానాలు, మార్గాల గురించి సమాచారం ఉంటుందన్నారు. ఎంటర్టైన్మెంట్ సిస్టమ్, సీసీటీవీ కెమెరాలు, టూర్ మేనేజర్, హౌస్ కీపింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది ప్రతి కోచ్లో ఉంటారన్నారు. ఈ పవిత్ర యాత్రను భారతీయ రైల్వేలు, టూర్ టైమ్స్ భాగస్వామ్యంతో అందుబాటులోకి తీసుకు వస్తున్నామని తెలిపారు. ఈ ప్రత్యేక ప్యాకేజీలో సైట్ సీయింగ్, హోటల్ వసతి (రాత్రి బస ఉన్న ప్రాంతాల్లో) అందించబడుతుందన్నారు. యాత్ర మొత్తం రైలు లోపల, బయట హోటళ్లలో దక్షిణ భారతీయ భోజనం అందించబడుతుందన్నారు. ప్రయాణికులు తమ లగేజీని కోచ్లోనే ఉంచుకొని యాత్రా ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. ఇది యాత్రను మరింత సౌకర్యవంతంగా మారుస్తుందన్నారు. వృద్ధులకు ఇది ప్రత్యేక టూర్ గా ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎల్టీసీ, ఎల్ఎఫ్సీ సౌకర్యం ఉపయోగించుకోవచ్చన్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ 33 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. థర్డ్ ఏసీకి రూ. 70,500, సెకెండ్ ఏసీకి రూ. 75,500, ఫస్ట్ ఏసీకి రూ. 82,500 చార్జ్ కలదన్నారు. బుకింగ్, మరింత సమాచారం కోసం , 9160021414 / 9160091414 మొబైల్ నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

# ఎమ్మెల్సీ కోదండరామ్ నకిలీ వైద్యంకోసం ఉధ్యమించిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోతారు–ఐ.ఎం.ఏ.నాయకుల హెచ్చరిక




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నకిలీ వైద్యంకోసం ఉధ్యమించిన నాయకుడిగా ఏమ్మెల్యే కోదండరామ్ చరిత్రలో నిలిపోతారని,రాష్ట్రంలో నకిలీలతో ప్రజలకు వైద్యన్నిచ్చే ఉధ్యమానికి దిగితే రేపటి నుంచి ప్రజలకు నకిలలతో చిన్న హాని జరిగినా కాంగ్రెస్ పార్టీ నాయకుడు,ఏమ్మెల్సీ కోదండరామ్ బాధ్యత వహించాల్సి వస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దువ్వూరు ద్వారాకనాథరెడ్డి,కార్యదర్శి డా. వి. ఆశోక్,యాక్షన్ కమిటీ చైర్మన్ డా. ఆశోక్‌రెడ్డిలు హెచ్చరించారు. సోమవారం కోఠిలోని ఐ.ఎం.ఏ.హాల్‌లోగల ఎన్.ఏ.బి.హెచ్. సదస్సులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నకిలీ డాక్టర్లకు కనీస చదువులేదు,కనీస శిక్షణ లేదు,మందుల పేర్లు తెలియదు,పురాతన కాలంలో లాగా కడుపు నొప్పి అంటే కడుపును బ్లేడుతో కోసేస్తూ ఆటవిక రాజ్యాన్ని గుర్తుకు తెప్పిస్తున్న నకిలీ వైద్యులకు ప్రభుత్వం తగిన గుర్తింపు సర్టిఫికేట్లు ఇవ్వాలని కోదండరామ్ ప్రభుత్వానికి విజప్తి చేయడం ఆవమానంగా ఉందని వారు ఆవేదనను వ్యక్తంచేశారు. నిజంగానే కోదండరామ్‌కు తెలంగాణ ప్రజల ఆరోగ్యంపట్ల తగిన చిత్తశుద్ధి ఉంటే ప్రతి సంవత్సరం విద్యాను పూర్తి చేసుకునివచ్చే 10వేల మంది డాక్టర్లకు ప్రభుత్వంద్వారా ఉద్యోగాలు ఇప్పిం,ఇ,ప్రతి నాలుగు,ఐదు గ్రామాలకు ఒక డాక్టరును ఏర్పాటు చేసి,ప్రజల ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నం చేయాలన్నారు. నకిలీ వైద్యుల సదస్సును విజయవంతం చేయాలంటూ కోదండరామ్ ఇచ్చిన పిలుపు వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని,అమానవీయమైన నకిలీ వైద్యంపై చట్టపరంగా శిక్షించేలా తగిన చర్యలు తీసుకుని, రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉప్పల్ భగాయత్‌లోని విశ్వకర్మ ట్రస్ట్‌లో తెలంగాణలోని అన్ని విశ్వకర్మ సంఘాలకు మెంబర్ షిప్ అవకాశం కల్పించాలి

### విశ్వకర్మ సంఘాల ప్రతినిధుల సమావేశంలో కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలోని విశ్వకర్మ విశ్వ బ్రాహ్మ ణుల సంక్షేమం కోసం ఉప్పల్ భగాయత్‌లో కెటాయించిన స్థలంలో భవన నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ట్రస్ట్‌లో అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ నుండి తెలంగాణలో ఉన్న అన్ని సంఘాల నుండి మెంబర్‌షిప్ తీసుకోవాలని మహాసభ ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం బిఎన్‌రెడ్డినగర్ సాగర్ కాంప్లెక్స్ కాలనీలోని మహాసభ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్‌లో ఉన్నటువంటి ఐదు ఎకరాల స్థలంపై విశ్వ బ్రాహ్మణులకు అందరికి హక్కు కల్పించాలన్నారు. స్థలాన్ని కెటాయించిన ప్రభుత్వం తెలంగాణలోని విశ్వకర్మలందరికి హక్కు కల్పించిందన్నారు. భగాయత్‌లో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి ఐదు లక్షలు తీసుకోవడం సబబుకాదని, తెలంగాణలో ఉన్నటువంటి విశ్వ బ్రాహ్మణుల నుండి డొనేషన్ సేకరించి చక్కటి భవనం నిర్మించాలని అది అందరికి ఉపయోగపడుతుందని జగన్నాదం తెలిపారు. కావాలని కొందరు ఒక ట్రస్ట్ ఏర్పాటుచేసుకొని కొందరు నాయకులే ఉండాలని అధికారం చెలాయించడం పద్దతికాదని, తెలంగాణలో ఉన్న అన్ని సంఘాల నుండి మెంబర్ షిప్ తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఈ విషయాన్నిప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళాకు తరలిన బీజేపీ నేతలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు మల్కాజిగిరికి చెందిన బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. వీరిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ధనుంజయ, మేకల మోహన్ యాదవ్, మడిపడిగ జగధీష్ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు, పవిత్ర త్రివేణి నదీ సంగమంలో వుణ్యస్నానం చేశారు.